# తానా పత్రిక


Telugu Association of North America

Volume - 30 ❖ Issue - 1 ❖ November 2022




# We congratulate

# TANA

## on it's
## Successful completion of
## 22nd National Conference

A real estate investment firm that prides itself on expanding your investment portfolio while standing firm on our commitment to grow with you.



ilan™

*Chowdary 'Charlie' Yalamanchili, President*

www.ilaninvestments.com • charlie.yalamanchili@ilaninvestments.com

(281) 444-1585 Phone • (832) 415-0333 Fax

4420 Cypress Creek Parkway • Houston, TX 77068

EQUAL HOUSING OPPORTUNITY

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID - 36-3060732
26233 Taft RD, Novi, MI 48374

# ఉత్తర అమెరికా తెలుగు సంఘము

*Our Mission*

**"To identify and address social, cultural and educational needs of North American Telugu Community in particular and Telugu people in general"**

Volume-30 Issue-1
November 2022

*

*Editor*
**Sai Brahmanandam Gorti**
gorthib@gmail.com

*Associate Editor*
**Naveen Vasireddy** (India)
kathanaveen@gmail.com

*

The opinions expressed in TANA Patrika belong to the individual authors and do not necessarily reflect those of TANA or the Editorial Board.



*President*
**Anjaiah Chowdary Lavu**
(770) 235-2709; president@tana.org

*Executive Vice President*
**Niranjan Srungavarapu**
(248) 342-6872; evp@tana.org

*Immediate Past President*
**Jayasekhar Talluri**
(631) 523-1999; jaytalluri@yahoo.com

*Secretary*
**Sateesh Vemuri**
(925) 989-4536; secretary@tana.org

*Treasurer*
**Ashok Babu Kolla**
(270) 293-0003; treasurer@tana.org

*Joint Secretary*
**Murali Talluri**
(216) 255-7066; mthalluri@gmail.com

*Joint Treasurer*
**Bharath Maddineni**
(678) 772-1681; bmaddine@gmail.com

*Community Services Coordinator*
**Venkata (Raja) Kasukurthi**
(201) 270-8648; vkasukurthi@gmail.com

*Cultural Services Coordinator*
**Sirisha Tunuguntla**
(904) 294-5655; siri.usa15@gmail.com

*Women Services Coordinator*
**Uma Katiki**

*International Coordinator*
**Venkata Hiteshwar Vadlamudi**
hiteshvadlamudi@gmail.com

*Sports Coordinator*
**Shashank Yarlagadda**
6013450543; yshashi8@gmail.com


*Councilor-at-large*
**Lokesh Naidu Konidala**
(972) 853-7462; lokeshnaidu2000@gmail.com

*Chairman, Board of Directors*
**Dr. Hanumaiah Bandla**
(248) 788-9522

*Chairman, Foundation*
**Venkataramana Yarlagadda**
(601) 212-3298

*Regional Coordinators*

**Nagamalleswara Panchumarthi**
Appalachian
**Srinivas Vuyyuru**
Capital
**Sateesh Kommana**
DFW
**Sunil Koganti**
Mid-Atlantic
**Hanumantha Cherukuri**
Midwest
**Pradeep Kumar Gaddam**
New England
**Vamsi Vasireddy**
New Jersey
**Dilipkumar Musunuru**
New York; 5167387994
**Srinivas Gogineni**
North
**Sai Bollineni**
North Central
**Padma Bhogavalli**
North West
**Ram Thota**
Northern CA; (408) 393-6782
**Ravi Vadlamudi**
Ohio Valley
**Sarit Kommineni**
Rocky Mountains
**Kishore Yarlagadda**
South Central
**Venkata Ramana Meesala**
South East
**Ratna Gummadi**
South West; (713) 876-7919
**Prathap Cherukuri**
Southern CA



ముఖచిత్రం: సూపర్ స్టార్ కృష్ణ

చిత్రం: ఈశ్వర్ ( సినిమా పోస్టర్ సౌజన్యంతో)




Dussehra Diwali Dhamaka - 2022
16



Northern California Bone Marrow
18

విరాళాల సేకరణలో తానా సరికొత్త రికార్డు
20






నివాళి
సూపర్ స్టార్ కృష్ణ
28



తానా, ఆటా ఆధ్వర్యంలో మేడసాని సాహిత్యంలో చమత్కారం
26

వంశీ-ఏవో కొన్ని గుర్తుకొస్తున్నాయి
ప్రేమించు పెళ్లాడు-2
40




## ఇంకా...


Editorial ... 05

TANA President's Message ... 06

TANA Executive Committee ... 08

TANA Regional Coordinators ... 09

TANA Board of Directors ... 10

TANA Foundation ... 11

TANA Foundation Donation Form ... 12

తానా ఆదరణ: విద్యార్థులకు లాప్‌టాప్‌లు ... 14

తానా చైతన్యస్రవంతి కార్యక్రమ వివరాలు ... 22

చికాగోలో చెస్ పోటీలు ... 24

తానా-మంచి పుస్తకం పిల్లల కథల పోటీ ప్రకటన ... 25

పిల్లలు-ఆదివారాలు
- చందు శైలజ ... 34

కథ
ఎన్నాళ్లో వేచిన ఉదయం
- శ్రీనిధి యెల్లల ... 48

వెనక్కి వెళ్దాం... కాసులు కొల్లగొడదాం!
- శ్రీ అట్లూరి & జలపతి ... 54



# సంపాదకీయం

తానా పత్రిక పాఠకులకీ, అందరికీ శుభాకాంక్షలు!

తరతరాలుగా తెలుగువారికీ, సినిమాలకీ అవినాభావ సంబంధం వుంది.

సినిమా నటులకున్న ప్రాభవం ఏ ఇతర ప్రముఖులకీ లేదన్నది వాస్తవం. సినిమా వాళ్లని దేవుడితో సమానంగా కొలిచే అభిమానులున్నారు.

నవంబరు 15న ప్రముఖ సినీనటుడు కృష్ణ హఠాన్మరణం యావత్తు తెలుగువారినీ దుఃఖ సాగరంలోకి ముంచెత్తింది. దాదాపు 350 సినిమాల వరకూ నటించిన కృష్ణ నిర్మాతల నటుడు. ఒకే ఏడాదిలో 30 సినిమాలు చేసిన సందర్భాలు కూడా వున్నాయి. నిర్మాతలు బాగుండాలి, సినిమా పరిశ్రమలో అందరూ సంతోషంగా వుండాలన్న మంచి మనసున్న నటుడు, సూపర్ స్టార్ కృష్ణ. జేమ్స్ బాండ్‌గా, కౌబాయ్‌గా, సీతారామరాజుగా అందర్నీ అలరించిన నటుడు. అంతకుమించి మంచి మనిషి. కృష్ణ నటించిన సినిమాల్లో సాక్షి, గూఢచారి 116, మోసగాళ్లకు మోసగాడు, అల్లూరి సీతారామరాజు, రాజేశ్వరీ విలాస్ కాఫీ క్లబ్, నేరము-శిక్ష వంటివి కొన్ని మంచి సినిమాలు. కేవలం నటుడూ, నిర్మాత మాత్రమే కాదు దర్శకత్వం కూడా చేసాడు.

వారి ఆత్మకి శాంతి చేకూరాలని ప్రార్థిద్దాం.

ఈ సంచికలో కథా, సినిమా కబుర్లూ కాకుండా సూపర్ స్టార్ కృష్ణ మీద ప్రత్యేక వ్యాసం కూడా వుంది.

తానా పత్రిక పాఠకులందరికీ Thanks Giving శుభాకాంక్షలు!

మరలా వచ్చే నెలలో మరిన్ని విశేషాలతో కలుద్దాం.

అభినందనలతో...

సాయి బ్రహ్మానందం



**ANJAIAH CHOWDARY LAVU**

***President - 2021-23***

తానాపత్రిక పాఠకులకీ, తానా సభ్యులకీ, కార్యకర్తలకీ నమస్సుమాంజలి.

ప్రముఖ సినీనటుడు కృష్ణ మరణం అభిమానుల్నే కాకుండా, ప్రపంచం నలుమూలలా వున్న తెలుగువారందరినీ కలచివేసింది. ఒక నటుడిగా నిర్మాతగా, దర్శకుడుగా సినిమా పరిశ్రమలో దిగ్గజంలా జీవించిన మహా మనీషి కృష్ణ. తన ఏభయ్యేళ్ల సినీ ప్రస్థానంలో ఎంతోమంది నిర్మాతలకీ, నటులకీ, కళాకారులకీ చేయూతనందించిన మనసున్న మనిషి సూపర్ స్టార్ కృష్ణ. తెలుగువారికి ఆయన లోటు తీరనిది. ఆయన ఆత్మకి శాంతి చేకూరాలని ప్రార్థిద్దాం!

చూస్తూండగా 2022 చివరకి వచ్చేసాం. ఇంకొక్క నెలలో 2022కి వీడ్కోలు చెప్పే సమయం ఆసన్నమయ్యింది. క్రితం ఏడాదితో పోలిస్తే ఈ ఏడు మరిన్ని మంచి కార్యక్రామాలు చేబట్టింది తానా.

ప్రతీ నెలా రెండవ శనివారం తానా 'సాంస్కృతిక సిరులు' కార్యక్రమం ఘనంగా జరుపుకుంటున్నాము. అలాగే తానా క్యాన్సర్ ఫౌండేషన్ గ్రేస్ సౌజన్యంతో క్యాన్సర్ ఎవేర్‌నెస్ కార్యక్రమం, 5కె రన్ న్యూజెర్సీలో ఘనంగా జరుపుకున్నాము. ఇంకా తానా నార్తన్ కాలిఫోర్నియా వారితో కలిసి తానా మెగా బోన్‌మారో డ్రైవ్ కార్యక్రమం Gift of Life వారి సౌజన్యంతో విజయవంతంగా జరిగింది. తానా DTA కమ్యూనిటి తరపున 300 వందల బ్యాక్ ప్యాక్‌లు ఉచితంగా అందించారు. అక్టోబరు 23న తానా ఫౌండేషన్, పుష్పగిరి హాస్పిటల్, అనంతపురం దగ్గర ముల్కనూరు గ్రామంలో కంటి

చికిత్స శిబిరం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అలాగే బాపట్ల దగ్గర ధేనువుకొండ గ్రామంలో తానా మెగా ఐ క్యాంప్ కార్యక్రమం కూడా విజయవంతంగా నిర్వహించారు.

ఇవి కాకుండా డిట్రాయిట్ నగరంలో తానా పాఠశాల యానివర్శరీ కార్యక్రమం చేసుకున్నాము. రైతుకోసం తానా చైతన్యస్రవంతి కార్యక్రమం నిర్వహించారు. బసవతారకం కేన్సర్ ఆసుపత్రి తరపున తానా నిధుల సేకరణ చేసాము.

క్రితం ఏడాది కోవిడ్ విపత్తు సందర్భంగా తానా అందించిన సేవలకిగాను ఆంధ్ర ప్రదేశ్ గవర్నరు *Red Cross Award and Gold Medal* బహూకరించారు. ఇది తానా సేవలని కొనియాడుతూ అందించిన గొప్ప సత్కారంగానూ, తానా సంస్థకి మకుటాయమానమైన గౌరవ ప్రశంసగానూ భావిస్తున్నాము.

ఇటు అమెరికాలోనూ, అటు ఇండియాలోనూ అక్టోబరు నెలలో చాలా కార్యక్రమాలు జరిగాయి. వాటికి సంబంధించిన పూర్తి వివరాలు చిత్రాలతో సహా ఈ సంచికలో పొందుపరిచాము.

2023లో జరిగబోయే తానా మహాసభల సందర్భంగా ఆనవాయితీగా భారత దేశంలో నిర్వహించే 'తానా చైతన్యస్రవంతి' కార్యక్రమాలను విస్తృతంగా అన్ని ప్రాంతాల్లో జరపాలని నిర్ణయించాము. ఆ కార్యక్రమ వివరాలు ఈ సంచికలో ఉన్నాయి. భారతదేశంలో ఉన్న సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన వలసిందిగా ఆహ్వానిస్తున్నాము.

నవంబరు నెల వచ్చిందంటే అమెరికాలో పండగ వాతావరణం వచ్చేస్తుంది. వీధులూ, ఇళ్లూ రంగు రంగుల అలంకరణలతో నయనానందకరంగా వుంటాయి.

తానా పాఠశాలకీ, సభ్యులకీ అందరికీ *Thanks Giving* శుభాకాంక్షలు!

మీ

**అంజయ్య చౌదరి లావు**

# TANA EXECUTIVE COMMITTEE - 2021-2023



**Anjaiah Chowdary Lavu**
*President*



**Niranjan Srungavarapu**
*Executive Vice President*



**Jayasekhar Talluri**
*Past President*



**Sateesh Kumar Vemuri**
*Secretary*



**Ashok Babu Kolla**
*Treasurer*



**Murali Talluri**
*Joint Secretary*



**Bharath Maddineni**
*Joint Treasurer*



**Venkata (Raja) Kasukurthi**
*Community Service Coordinator*



**Sirisha Tunuguntla**
*Cultural Service Coordinator*



**Uma Katiki**
*Women Services Coordinator*



**Lokesh Naidu Konidala**
*Councilor-at-Large*



**Venkata Hiteshwar Vadlamudi**
*International Coordinator*



**Shashank Yarlagadda**
*Sports Coordinator*



**Tagore Mallineni**
*Media Coordinator*




**Srinivas Kukatla**
*Event Coordinator*




**Srinivas Yalavarthy**
*Membership Benefits Coordinator*



**Suresh Kakarla**
*Team Square Chair*



**Dr. Hanumaiah Bandla**
*Chairman*
*Board of Directors*



**Venkataramana Yarlagadda**
*Ex-Officio Member*
*Chairman, TANA Foundation*

# REGIONAL COORDINATORS



**Nagamalleswara Panchumarthi**
*Appalachian*



**Srinivas Vuyyuru**
*Capital*



**Sateesh Kommana**
*DFW*



**Sunil Koganti**
*Mid-Atlantic*



**Hanumantha Cherukuri**
*Midwest*



**Pradeep Kumar Gaddam**
*New England*



**Vamsi Vasireddy**
*New Jersey*



**Dilipkumar Musunuru**
*New York*



**Srinivas Gogineni**
*North*




**Sai Bollineni**
*North Central*



**Padma Bhogavalli**
*North West*



**Ram Thota**
*Northern California*



**Ravichandra Vadlamudi**
*Ohio Valley*



**Sarit Kommineni**
*Rocky Mountains*



**Venkata Ramana Meesala**
*South East*



**Kishore Yarlagadda**
*South Central*




**Ratna Prasad Gummadi**
*South West*



**Prathap Cherukuri**
*Southern California*

# TANA BOARD OF DIRECTORS - 2021-2023

Est. 1977
www.tana.org



**Dr. Hanumaiah Bandla**
*Chairman*



**Dr. Nagendra Srinivas Kodali**
*Secretary*



**Lakshmi Devineni**
*Treasurer*



**Janardhan Nimmalapudi**
*Director (Non-Donor)*



**Srinivas Lavu**
*Director*



**Dr. Chowdary Jampala**
*Director*



**Murali Vennam**
*Director*



**Anjaiah Chowdary Lavu**
*Ex Officio Member*
*President, EC*



**Niranjan Srungavarapu**
*Ex Officio Member*
*Executive Vice President, EC*




**Jayasekhar Talluri**
*Ex Officio Member*
*Past President*



**Sateesh Kumar Vemuri**
*Ex-Officio Member*
*Secretary, EC*



**Ashok Babu Kolla**
*Ex-Officio Member*
*Treasurer, EC*



**Venkataramana Yarlagadda**
*Ex Officio Member*
*Chairman, TANA Foundation*



**Sasikanth Vallepalli**
*Ex Officio Member*
*Secretary, TANA Foundation*



**Srikanth Polavarapu**
*Ex-Officio Member*
*Treasurer, TANA Foundation*

# TANA FOUNDATION 2021-2023




**Venkataramana Yarlagadda**
*Chairman*



**Sasikanth Vallepalli**
*Secretary*



**Srikanth Polavarapu**
*Treasurer*



**Ramakanth Koya**
*Trustee*



**Ravi Samineni**
*Trustee*



**Viswanath Nayunipati**
*Trustee*



**Suresh Puttagunta**
*Trustee*



**Srinivas Chand Gorrepati**
*Trustee*



**Kiran Gogineni**
*Trustee - Non Donor*



**Purushotham C Gude**
*Trustee - Non Donor*



**Vinay Maddineni**
*Trustee - Non Donor*



**Srinivas Oruganti**
*Trustee - Non Donor*



**Sumanth Ramsetti**
*Trustee*



**Vidyadhar Garapati**
*Trustee - Donor*



**Anjaiah Chowdary Lavu**
*Ex-Officio Member*
*President*

# TANA FOUNDATION

*Division of Telugu Association of North America (TANA)*
*A not-for profit organization, Tax ID 36-3060732*

***To Donate or pledge please visit www.tana.org/donate or www.tanafoundation.org/donation or mail this form***

---

***We make a living by what we get; we make a life by what we give.***

## TANA FOUNDATION DONATION FORM

Name (First, Last): ____________________________________________

Address: ____________________________________________

Email Address: ________________________ Phone: __________________

I would like to sponsor the following:

- Orphanages: US$__________
- Vaaradhi US$__________
- Scholarships ($250 each): US$__________
- Eye Camp ($600)
  (Requires filling the sponsorship form on the web): US$__________
- Cancer Camp ($1500 each): US$__________
- Cleft Lip Surgeries ($250 each): US$__________
- Libraries ($500 each): US$__________
- Other (Specify) ____________________ US$__________

Frequency (Check one) : ☐ One time ☐ Monthly ☐ Yearly

Check Number: __________________ (Payable to TANA Foundation)

Credit Card Number: ____________________________________________

Billing Address: ____________________________________________

CV Code: ______________

*Please mail the completed form to:*

**TANA Foundation**
**Treasurer**
26233 Taft Road,
Novi, MI 48374.

***For any questions or comments, please send an email to jaytalluri@gmail.com***

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

TELUGU ASSOCIATION OF NORTH AMERICA




# TELEHEALTH PLATFORM

## BY BOARD CERTIFIED EXPERT DOCTORS

**CONNECTING PATIENTS WITH DOCTORS ANYWHERE IN THE WORLD**

**EVERY SUNDAY**

**9:00 AM to 11 AM EST || 7:30 PM to 9:30 PM IST**



### Services Available:

- Family Medicine
- Internal Medicine
- Cardiology
- Orthopedics
- Pediatrics
- Psychologist
- Critical Care / Neurocritical Care / Sleep Medicine



Register yourself and join the Zoom call to get advice from expert doctors from USA, UK, INDIA etc.

**Registration Link:**
**www.eglobaldoctors.com**

eGlobalDoctors
Care for better life



## ANJAIAH CHOWDARY LAVU, President

**RAJA KASUKARTHI**
Community Services Coordinator

**BHARATH MADDINENI**
Joint Treasurer

**HITESH VADLAMUDI**
International Coordinator

**VENKAT MEESALA**
SouthEast Regional Coordinator

**SASHIDHAR JASTY**
TANA Cares Chair

**NAGESH DODDAKA**
Visitor Insurance & Medical Services Chair




తానా ఆదరణ

# విద్యార్థులకు తానా లాప్‌టాప్‌లు, ఆర్థిక వితరణ

## జయశేఖర్ తాళ్లూరి ల్యాప్‌టాప్ వితరణ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇరవెండి గ్రామానికి చెందిన కావ్యశ్రీ (ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్) నిరుపేద విద్యార్థినికి, మాజీ ఎంపిపి వంశీకృష్ణ వల్లూరిపల్లి తానా ఫౌండేషన్ ఆదరణ ప్రోగ్రామ్ ద్వారా లాప్‌టాప్‌ను అందచేసారు. ఈ సందర్భంగా కావ్యశ్రీ మాట్లాడుతూ దాత జయశేఖర్ తాళ్లూరి, ప్రెసిడెంట్ అంజయ్య చౌదరి లావు, ఛైర్మెన్ వెంకటరమణ యార్లగడ్డ, వంశీకృష్ణ, రవి సామినేనిలకు కృతజ్ఞతలు తెలియచేసారు.





## రవి పొట్లూరి ల్యాప్‌టాప్ వితరణ

పిఠాపురం గ్రామానికి చెందిన శ్రీప్రియ విద్యార్థినికి, తానా ఫౌండేషన్ ఆదరణ ప్రోగ్రామ్ ద్వారా 23వ తానా సమావేశాల కో-ఆర్డినేటర్ రవి పొట్లూరి లాప్‌టాప్‌ను అందచేసారు. ఈ సందర్భంగా శ్రీప్రియ దాత పొట్లూరి రవి, ప్రెసిడెంట్ అంజయ్య చౌదరి లావు, ఛైర్మెన్ వెంకటరమణ యార్లగడ్డ, వంశీకృష్ణ, రవి సామినేని, రామ్ చౌదరిలకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రకాశ్ బొగ్గవరపు ల్యాప్‌టాప్ వితరణ

మెడికల్ విద్యార్థిని శ్రావణికి ప్రకాశ్ బొగ్గవరపు తానా ఫౌండేషన్ ఆదరణ ప్రోగ్రామ్ ద్వారా లాప్‌టాప్‌ను అందచేసారు. దాత ప్రకాశ్, ప్రెసిడెంట్ అంజయ్య చౌదరి లావు, ఛైర్మెన్ వెంకటరమణ యార్లగడ్డ, వంశీకృష్ణ, రవి సామినేనిలకు విద్యార్థిని శ్రావణి కృతజ్ఞతలు తెలియచేసారు.




# తానా ఫౌండేషన్ సెక్రటరీ శశికాంత్ వల్లేపల్లి వితరణ




చల్ల తేజశ్రీ ఖమ్మం గాయిత్రి డిగ్రీ కాలేజీ బీఎస్సీ ఫైనల్ చదువుతున్నది. తండ్రి సంవత్సరం క్రితం చనిపోయారు. సాయం కోసం తానా ఫౌండేషన్‌ను అభ్యర్థించగా తానా ఫౌండేషన్ సెక్రటరీ శశికాంత్ వల్లేపల్లిగారు తక్షణ సాయంగా రూ. 10,000 అందజేశారు.

వేంసూర్ మండలంలోని మారుమూల తండాకు చెందిన బి. విష్ణుకుమార్ తల్లి దండ్రులు ఇద్దరికీ అనారోగ్యం. కష్టపడి ప్రభుత్వ కళాశాలలో చదివి ఎన్ఐటి నాగ పూర్‌లో సీట్ సంపాదించాడు. కళాశాల, హాస్టల్ ఫీజులు కట్టడానికి తానా ఫౌండేషన్‌ను అభ్య ర్థించారు. తక్షణ సహాయంగా శశికాంత్ వల్లేపల్లి రూ. 10,000 ప్రకటించారు.

బండి నాగేశ్వరరావు చేతుల మీదుగా ఈ ఇద్దరికీ సహాయం అందించారు.

## *TANA Northern California*

# DUSSEHRA DIWALI DHAMAKA-2022

Telugu Association of North America (TANA) in association with AIA organized 'Dussehra Diwali Dhamaka 2022' a day long Diwali festival at Alameda County Fair Grounds on Saturday, October 15th from 12 noon to 11 PM. The grand Diwali event that witnessed more than 45 thousand attendees had several dignitaries (Congressman Rao Khanna, Indian Consul General Dr. T.V. Nagendra Prasad, Alameda County Supervisor, David Haubert and several other BayArea elected officials) joined the celebrations as guests.

TANA team and volunteers led by TANA Northern California Regional Representative, Ram Thota representing Telugu Community and both the Telugu states of Andhra Pradesh & Telangana took leading role in organizing the grand event and joined the grand Ravan Dahan and Fireworks activities.

The event had several highlights such as Ravan Dahan, fireworks display, Rath Yatra, Ramleela performance on the auspicious occasion, Maha Mangal Aarti, Free Disco Dandiya and Garba, Food Fest with cuisines from all corners of india, Mithai (sweets) festival, non-stop cultural programs with spectacular dances, Carnival Rides and games for kids and adults, Fashion shows, Rangoli, Dance, Art competitions, Carroms and Chess competitions. The Spectacular Fire Wroks and 25ft Ravan Dahan attracted huge crowds (45K+) making it the most



memorable event of the times and one of the biggest diwali events in the entire USA.

TANA President, Anjaiah Chowdhary Lavu congratulated Northern California TANA team for the grand successful 'Dussehra Diwali Dhamaka 2022' Event and TANA Regional Representative, Northern California, Ram Thota thanked AIA team, TANA Leadership and TANA volunteers for their extended support in making this 'Dussehra Diwali Dhamaka 2022' event a grand success.










# TANA Northern California Bone Marrow Drive @ Dassuhra Diwali Dhamaja 2022

TANA Northern California Mega Bone Marrow Drive conducted in association with 'Gift of Life' @ 'Dussehra Diwali Dhamaka-2022' was a super success with more than 350+ bone marrow donor registrations. TANA (Telugu Association of North America) Northern California team, as part of its continued community outreach and community service initiatives, conducted a 'Bone Marrow Drive' in Pleasanton City of California to register more and more willing bone marrow donors to help save the lives of few currently active (bone marrow donor seeking) Blood cancer patients, especially 46 years old Shiv with his family and friends support.



The drive was led by TANA Northern California Regional Representative, Ram Thota with the help of several TANA volunteers, along with volunteers from Gift of Life Organization and with the extended help from AIA Team. There were 1000's of attendees who were given the opportunity to learn about the bone marrow registration and its importance in Asian/Indian Community and several of them registered their names into the bone marrow donor registry.




Ram Thota, TANA RR, Northern California thanked all the registrants, drive attendees, AIA, TANA Leadership and TANA & Gift of Life volunteers for their extended support and all the work in making this bone marrow drive a grand success.

TANA RR, Northern California, Ram Thota, extended his special appreciation to Komal, Simi, Vedant, Kamini, Anand,








Shailaja, Sandeep, Anu, Sanjeev, Samik, Pooja, Rachana, Ritesh, Shalini, Rithika, Rupali and other Friends & Family of Poonam & Shiv for their support and help towards this noble cause and drive.



# విరాళాల సేకరణలో తానా సరికొత్త రికార్డు

తానా (ఉత్తర అమెరికా తెలుగు సంఘం) 23వ మహాసభల సన్నాహక కార్యక్రమ విందులో పెద్ద ఎత్తున తెలుగు ప్రజలు పాల్గొని చారిత్రాత్మిక స్థాయిలో విరాళాలు ప్రకటించారు. తానా 45 సంవత్సరాల చరిత్రలో మహాసభల విరాళాల సేకరణలో సరికొత్త రికార్డు సృష్టించింది. కోవిడ్ మహమ్మారి తీవ్రతతో 2021లో నిర్వహించాల్సిన మహాసభలు వాయిదాపడి దాదాపు నాలుగేళ్ల తర్వాత ఫిలడెల్ఫియా నగరంలో 2023 జులై 7 నుండి 9 వరకు జరగబోతున్న తానా మహాసభల సన్నాహక కార్యక్రమాల్లో భాగంగా నవంబర్ 5న పెన్సిల్వేనియా రాష్ట్రంలోని వార్మినస్టర్ నగరంలోని ఫ్యూజ్ బాంక్వెట్ హాల్‌లో జరిగిన విరాళాల సేకరణ కార్యక్రమానికి అంచనాలకి మించిన స్పందన లభించింది. తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు, కన్వీనర్ పొట్లూరి రవి ఆధ్వర్యంలో నిర్వహించిన విరాళాల సేకరణ విందులో ఎనిమిది వందల మందికి పైగా ప్రవాసులు పాల్గొని గతంలో జరిగిన అన్ని విరాళాల సేకరణని మించిపోయేలా దాదాపు నలభై ఎనిమిది కోట్ల రూపాయల (ఆరు మిలియన్ల డాలర్ల) విరాళాలు ప్రకటించారు.




తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి హాజరైన వారికి కృతజ్ఞతలు తెలుపుతూ, EC, BOD మరియు ఫౌండేషన్ సభ్యులను, మాజీ అధ్యక్షులను, ఇతర కమిటీ సభ్యులను పరిచయం చేసి సమాజానికి వారు చేసిన సేవలను కొనియాడారు. తానా సభ్యులు, వాలంటీర్లు, దాతలు సంఘం అభివృద్ధికి వారు చేసిన కృషిని, సమాజానికి చేసిన సేవలను అభినందించారు. 23వ తానా మహాసభల ప్రాముఖ్యతను చాలా వివరంగా వివరించారు. ప్రతి ఒక్క దాతను పరిచయం చేసి మరియు గుర్తించడానికి సమయాన్ని వెచ్చించి ఆనందోత్సాహాలు, కరతాళధ్వనులు మధ్య నిధుల సేకరణ కార్యక్రమం ఆసక్తికరంగా సాగింది. ప్రతిష్టాత్మక తానా మహాసభలు దాదాపు నాలుగేళ్ల తర్వాత నిర్వహిస్తుండటంతోపాటు అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు నేతృత్వంలోని తానా కార్యవర్గం గత పదహారు నెలలుగా చేసిన సేవలు, చేపట్టిన వినూత్నమైన కార్యక్రమాలు ప్రవాస భారతీయుల్లో 23వ తానా మహాసభల పట్ల ఆసక్తిని పెంచి విరాళాల సేకరణ కార్యక్రమానికి ఊహించని స్పందన లభించినట్లు మహాసభల కన్వీనర్ పొట్లూరి రవి తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వహణకు సహకరించిన పీపుల్స్ మీడియా అధినేత విశ్వప్రసాద్, డెక్కన్ స్పైస్ గోవర్ధన్ బబ్బా, జగదీశ్ యలమంచిలి మరియు వాలంటీర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు.


ONE OF A KIND, WORLD-CLASS
VILLA PROJECT AT THE MOST EMERGING
LOCATION, KAPULUPPADA, VISAKHAPATNAM.
JUST 7 KMS FROM IT HUB
₹3.1 cr* onwards
Possession by April 2024
62 High-end villas
Villas ranging from 4,002 sq. ft. to 7,435 sq. ft.
11 Acres, 73% Green & open spaces
Tennis, Basket ball, Shuttle courts & Cricket pitch
32,000 sq. ft. clubhouse
Play areas & Outdoor fitness station
*T&C Apply
Scan the code to download our brochure
For more details contact
+91 96903 88888
Kapuluppada, Visakhapatnam
Contact@villaasam.com
Visit www.villaasam.com
VILLAASAM
BY
AUGMENTED REALTY

# తానా చైతన్య స్రవంతి 2022లో అద్భుతమైన సమాజసేవ, సాంస్కృతిక కార్యక్రమాలకు శ్రీకారం!




ప్రపంచం కోవిడ్ మహమ్మారి నుంచి కోలుకున్న తరువాత, అంకిత సేవాభావం, అద్భుత కళాధామం, అనే నినాదంతో, తానా చైతన్యస్రవంతి ఉభయ తెలుగు రాష్ట్రాలలో 2 డిసెంబర్ 2022 నుండి 7 జనవరి 2023 వరకు నిర్వహించడానికి శ్రీకారం చుట్టింది.

తానా చైతన్య స్రవంతి కార్యక్రమాల్లో భాగంగా 20కి పైగా క్యాన్సర్ క్యాంపులు, 30కి పైగా ఐ క్యాంపులు, 10కి పైగా సాంస్కృతిక కార్యక్రమాలు స్కాలర్ షిప్పుల రూపంలో విద్యార్థులకు మిలియన్ డాలర్ల సహాయం, 2500కు పైగా రైతు రక్షణ పరికరాల పంపిణీ, 500కు పైగా వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ, పిల్లలు ఆటలు ఆడుకోవడానికి క్రీడా పరికరాల పంపిణీ,సైకిల్ & వీల్‌చైర్ల పంపిణీ, ప్రపంచ సాహిత్య వేదికతో సాహితీ దిగ్గజాలు, ప్రముఖ కవులు, రచయితల ప్రసంగాలు, విభిన్న అంశాల పై చర్చా వేదికలులాంటి కార్యక్రమాలతో తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు, తానా ఫౌండేషన్ చైర్మన్ వెంకటరమణ యార్లగడ్డ ఆధ్వర్యంలో తానాచైతన్య స్రవంతి కో-ఆర్డినేటర్ సునిల్ పంత్ర సమన్వయంతో, మీ ముందుకు వస్తుంది

మీ అందరికీ ఇదే మా ఆత్మీయ ఆహ్వానం! అందరూ ఈ కార్యక్రమాలలో బంధుమిత్రులు, కుటుంబ సమేతంగా పాల్గొని , తానా చైతన్యస్రవంతి 2022 కార్యక్రమాలను జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాం!

WWW.TECHINSURANCEINC.COM

YOUR EMPLOYEES HEALTH
OUR PROMISE



HEALTH INSURANCE FOR IT COMPANIES

BUSINESS INSURANCE

VISITORS INSURANCE



MURALI TALLURI
FOUNDER
+1 (512) 917 - 8686
murali@techinsuranceinc.com

TECH INSURANCE
AGENCY
EMPLOYEE BENEFITS & BUSINESS INSURANCE

(512) 917-8686
Fax:1-512-829-3488

Contact us:3000 Polar Ln, Unit#802
Cedar Park ,TX,78613

# చికాగోలో చెస్ పోటీలు



తానా మరియు టిటిఏ సంయుక్తంగా అక్టోబర్ 16, ఆదివారం నాడు చికాగోలో తమ వార్షిక చెస్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. ఈ వినోదభరితమైన పోటీలో పిల్లలు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రజ్ఞా పాటవాల్ని ప్రదర్శించారు.

పిల్లలలోని నిర్ణయాత్మక శక్తి, విశ్లేషణ నైపుణ్యం, ఏకాగ్రతని పెంచే చదరంగ పోటీలను తానా ప్రతీ సంవత్సరం ఆనవాయితీగా నిర్వహించడాన్ని పిల్లల తల్లితండ్రులు అభినందించారు.

ఈ కార్యక్రమానికి తానా ప్రెసిడెంట్ అంజయ్య చౌదరి, స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ శశాంక్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొని విజేతలను ప్రశంసించారు. తానా మిడ్ వెస్ట్ రీజినల్ వైస్ ప్రెసిడెంట్ హను చెరుకూరి ఆధ్వర్యంలో తానా లీడర్లు యుగంధర్ యడ్లపాటి, కృష్ణమోహన్ చిలంకూరు, రవి కాకర, చిరంజీవి గల్లా, సందీప్ ఎల్లంపల్లి, హేమ కానూరు పాల్గొన్నారు. ❀



తానా - మంచి పుస్తకం ఆధ్వర్యంలో

# పదేళ్ల లోపు పిల్లల కోసం
# తెలుగులో బొమ్మల కథల పుస్తకాలు - 2023

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (TANA) 23వ మహాసభలు 2023 జులై 7, 8, 9 తేదీలలో ఫిలడెల్ఫియా నగరంలో జరగబోతున్నాయి. ఈ సందర్భంగా తానా వివిధ సాహిత్య కార్యక్రమాలు చేపడుతోంది. అందులో భాగంగా బాలసాహిత్యాన్ని ప్రోత్సహించడం కోసం మంచి పుస్తకం (హైదరాబాద్) సంస్థతో కలిసి **పదేళ్ల లోపు పిల్లల కోసం తెలుగులో బొమ్మల కథల పుస్తకాలు - 2023** కి రచనలు ఆహ్వానిస్తోంది.

**పుస్తకం:** పుస్తకం (1/4 క్రౌన్ సైజు, 18×24 సెం.మీ.) ఇన్నర్ టైటిల్ ఇంప్రింట్ పేజీతో సహా 24 పేజీలు (పోర్ట్రేట్ లేదా ల్యాండ్‌స్కేప్‌లో) ఉండాలి, అదనంగా కవర్ పేజీలు ఉంటాయి.

**కథాంశం:** ఒక్కొక్క పేజీలో 10-12 వాక్యాలకు మించి ఉండకూడదు. కథ చదవటానికి సరదాగా, హాయిగా ఉండాలి; తమాషాగా అనిపించాలి. తల్లిదండ్రులు లేదా అన్న, అక్క చిన్న పిల్లలకు చదివి వినిపించేలా కూడా పుస్తకం ఉండవచ్చు. నీతి కథలు, జానపద కథలు, జంతువుల కథలు కాకుండా సమకాలీన వాతావరణం, అంశాలతో కథ ఉండాలి. పిల్లలలో పుస్తకాలు చదివే అలవాటును పెంపొందించేలా పుస్తకం ఉండాలి.

రచనతో పాటు కథ తమ సొంతమని, ఇంతకు ముందు ఏ రూపంగానూ ప్రచురితం కాలేదన్న హామీ పత్రాన్ని జత చేయాలి. కలం పేరు ఉపయోగించే వాళ్లు అసలు పేరుతో హామీ పత్రాన్ని ఇవ్వాలి.

కథ, బొమ్మలు ఒకరే రాయు గీయవచ్చు. లేదా కథ రాసేవాళ్లు, బొమ్మ వేసేవాళ్లు ఒక బృందంగా పని చెయ్యవచ్చు. కథ మాత్రమే రాయగలిగి, బొమ్మలు వేసేవాళ్లు తెలియని వాళ్ల విషయంలో, ఆ కథ ఎంపికైతే బొమ్మలు వేయించే బాధ్యత మేం చేపడతాం.

**ప్రక్రియ:** ఇది 2 దశలలో ఉంటుంది :

**దశ-1:** కథ సారాంశం, నమూనా బొమ్మలు మాకు 2023 జనవరి 15 లోపల అందచెయ్యాలి. ఈ దశలో ఎంపికైన కథలు రెండవ దశలోకి వెళతాయి.

**దశ-2:** ఈ దశకి సుమారు 10 కథా అంశాలను ఎంపిక చేస్తాం. ఒక పుస్తకానికి కథ రాసిన వారికి, బొమ్మలు వేసిన వారికి పదిహేను వేల రూపాయల చొప్పున పారితోషికం ఇస్తాం. ఒకవేళ ఆశించిన స్థాయిలో రచనలు రాకపోతే 10 కంటే తక్కువ కథలను ఎంపిక చేస్తాం. 2023 మార్చి 31 లోపల బొమ్మలతో పూర్తి చేసి, ముద్రణకు సిద్ధంగా ఉన్న పుస్తకాన్ని అందజేయాలి. ఈ పుస్తకాలన్నింటినీ తానా - మంచి పుస్తకం కలిసి 2023 జులై నాటికి ప్రచురిస్తాము. కథ, బొమ్మలపై కాపీరైటు ఆయా రచయితలు, చిత్రకారులకే ఉంటాయి.

* నిర్వాహకుల నిర్ణయాలపై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలకు తావులేదు. వివాదాలన్నింటినీ మేరీల్యాండ్ న్యాయపరిధిలో పరిష్కరించుకోవాలి.

రచనలు పంపించవలసిన చిరునామా

**మంచి పుస్తకం, 12-13-439, వీధి నెం. 1, తార్నాక, సికింద్రాబాదు 500017.**

**Email: info@manchipustakam.in**

| | | | |
|---|---|---|---|
| **లావు అంజయ్య చౌదరి** | **కస్నెగంటి చంద్ర** | **జంపాల చౌదరి** | **కె. సురేష్** |
| తానా అధ్యక్షులు | తానా ప్రచురణల కమిటీ ఛైర్మన్ | కార్యక్రమ నిర్వాహకులు | మంచి పుస్తకం |

## తానా, ఆటా ఆధ్వర్యంలో

# మేడసాని సాహిత్యంలో చమత్కారం వేడుక

తానా, ఆటా మరియు చికాగో సాహితీమిత్రుల ఆధ్వర్యంలో నిర్వహించిన పంచ సహస్రవధాని, అన్నమాచార్య ప్రాజెక్టు డైరెక్టర్ డా. మేడసాని మోహన్ గారి సాహిత్యంలో చమత్కారం మరియు హాస్యం ఉపన్యాసం వేడుకగా జరిగింది.

మూడు గంటలపాటు జరిగిన ఈ కార్య క్రమానికి చికాగోలోని సాహితీ ప్రియులు అందరూ విచ్చేయగా కార్యక్రమం ఆద్యంతం ఆసక్తికరంగా మేడసానిగారి చలోక్తులుతో శ్రోతలను రంజింప చేసింది.

ఈ సందర్భంగా మేడసానిగారు మాట్లాడుతూ మహాభారతంలోని అనేక సంఘటనలు ప్రస్తుత సమాజానికి ఎలా వర్తిస్తాయి, కృష్ణుడు, ధర్మరాజు, భీష్ముడు తదితర పాత్రల ద్వారా అనేక అంశాలు మనకి భోదపడతాయన్నారు. ఆధ్యాత్మికత అంటే మతం కాదు అదో గొప్ప నాగరికత అని, సంఘ జీవన హుందాతనాన్ని పెంచే సామాజికఉద్యమం అని, భారత దేశసంస్కృతి, నాగరికత అతి ప్రాచీనమైనవన్నారు.



అనంతరం ఐటీ ఎంటర్‌ప్రెన్యూర్ శ్రీనివాస్ అరసాడ మేడసానిగారిని పట్టువస్త్రాలు, తాంబూలంతో సన్మానించారు.

అలాగే వివిధ తెలుగు సంఘాల నుంచి నాట్స్, తానా, ఆటా, నాటా, చికాగో ఆంధ్ర అసోసియేషన్, బాలాజీ హిందూ టెంపుల్, సాయి టెంపుల్ ప్రతినిధులు మేడసాని గారిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జయదేవ్ మెట్టుపల్లి, హేమ కానూరుగారు దగ్గరుండి పర్యవేక్షిస్తూ విజయవంతంగా ముగించారు.






(జ్యోతిష్యరత్న)
శ్రీధర్ గురూజీ గారు

సెల్ : (+91)83281 86500
(+91)76618 40946

JMR
జ్యోతిష్యాలయం
(Astrologer)

విద్య, ఉద్యోగం, ప్రేమ, పెళ్ళి, వ్యాపారం, వ్యవసాయం, రియల్ ఎస్టేట్, రాజకీయం, కోర్టు సమస్యలు, ఒత్తిడి, ఆరోగ్య సమస్యలు, సంతానం లేకపోవడం, మనశ్శాంతి, లక్ష్మి శాంతి, విడాకులు, శత్రుభయం, భార్య భర్తల మధ్య గొడవలు రావడం, నమ్మిన వ్యక్తులు దూరం కావడం లేదా మోసం చేయడం.

ఎటువంటి సమస్యలకైన 100 % పరిష్కారం చేయబడును.



# కృష్ణ
# సిసలైన సూపర్ స్టార్!

శ్రీ అట్లూరి & జలపతి

టాలీవుడ్‌లో ఒక శకం ముగిసింది. ఎన్టీఆర్, ఏఎన్నార్ తర్వాత ఆ స్థాయి అందుకొని, సూపర్ స్టార్ అనిపించుకున్న ఘట్టమనేని కృష్ణ ఈ లోకాన్ని వీడారు. ఆయన వయసు 79 ఏళ్లు. 1942 మే 31 న గుంటూరు జిల్లా తెనాలి మండలం బుర్రిపాలెం గ్రామంలో వీరరాఘవయ్య చౌదరి, నాగరత్న దంపతులకు కృష్ణ జన్మించారు. ఐదుగురు సంతానంలో ఈయనే పెద్దవారు. అసలు పేరు ఘట్టమనేని శివరామకృష్ణమూర్తి. డిగ్రీ పూర్తిచేసిన కృష్ణ సినిమాల్నే కెరీర్‌గా ఎంచుకున్నారు. దీని వెనక ఒక ఆసక్తికరమైన విషయాన్ని ఇక్కడ చెప్పుకోవాలి.

చదువుకునే రోజుల్లో తన పాఠశాల ప్రాంగణంలో ఏఎన్నార్ కు జరిగిన సన్మానాన్ని కళ్లారా చూశారు కృష్ణ. పేరు తెచ్చుకుంటే ఆ స్థాయిలో తెచ్చుకోవాలని నిర్ణయించుకున్నారు. దానికి సినిమాలే మార్గం అని గ్రహించారు. అప్పటికే నాటకాల్లో నటించిన అనుభవం ఉ ండడం, తన కుటుంబానికి తెలిసినవాళ్లు మద్రాసు చిత్రరంగంలో కొనసాగు తుండడం, తన బంధువుల్లో చాలామంది తనను సినిమాలకు పనికొస్తావని ప్రోత్సహించడంతో కృష్ణ ఇక వెనక్కి తిరిగి చూడలేదు. మద్రాస్ రైలెక్కేశారు.

### కెరీర్ ఇలా మొదలైంది... బ్రేక్ అలా వచ్చింది...

అంతా కొత్తవాళ్లతో ఆదుర్తి సుబ్బారావు ఒక సినిమా తీస్తున్నారని తెలిసి అక్కడకు వెళ్లారు కృష్ణ. 3 రోజుల పాటు ఆడిషన్స్ కూడా ఇచ్చారు. కృష్ణ ఎత్తు, రంగు, ముఖవర్చస్సు సుబ్బారావుకు నచ్చాయి. తన కథకు సరిగ్గా సరిపోతాడని భావించి సెలక్ట్ చేశారు. ఆయన ఎంపికను చాలామంది తప్పుపట్టారు. కృష్ణ మాటతీరు సినిమాకు పనికిరాదన్నారు, ఆయనకు నటన రాదన్నారు. కానీ ఆదుర్తి వినిపించుకోలేదు. కృష్ణను తన సినిమాలో తీసుకున్నారు. అలా 1965లో వచ్చిన తేనె మనసులు సినిమాతో హీరోగా పరిచయ మయ్యారు కృష్ణ. అలా హీరోగా తొలి సినిమానే సక్సెస్ అందుకున్న కృష్ణ, మూడో సినిమాకే హిట్ హీరో అనిపించుకున్నారు. అయితే తేనె మనసులు చిత్రానికి ముందే ఆయన కొన్ని చిత్రాల్లో చిన్న చిన్న పాత్రలు కూడా వేశారు. ఇక ఆయన నటించిన *గూఢచారి-116* సినిమా పెద్ద హిట్టయింది. ఆంధ్రా జేమ్స్ బాండ్ అనే ఇమేజ్‌ను తీసుకొచ్చింది.


*గూఢచారి-116* సక్సెస్‌తో ఏకంగా 20 సినిమాలకు హీరోగా ఎంపికయ్యారు కృష్ణ. తెలుగులో అత్యధికంగా ఆరు జేమ్స్ బాండ్ తరహా సినిమాల్లో నటించిన కృష్ణ, ఆ జానర్‌లో అత్యధిక హిట్స్ అందుకున్న ఏకైక హీరోగా నిలిచారు. అంతేకాదు, తెలుగులో కౌబాయ్ సినిమాలకు కూడా కృష్ణనే ఆద్యుడు.

70-71 దశకాల్లో కృష్ణ శకం నడిచింది. ఆయన నటించిన సినిమాలు ఏడాదిలో పదుల సంఖ్యలో రిలీజ్ అయ్యేవి. 1968లో 10, 1969లో 15, 1970లో 16, ఇక 1972లో ఏకంగా 18 సినిమాలు రిలీజ్ చేశారు కృష్ణ.

### టాలీవుడ్ ట్రెండ్ సెట్టర్...

టాలీవుడ్‌లో కృష్ణ ఒక ట్రెండ్ సెట్టర్. కొత్త టెక్నాలజీని పరిచయం చేయడంలో, ప్రయోగాలు చేయడంలో ఎప్పుడూ ముందుండేవారు. తన కెరీర్‌లో ఎన్నో సాహసాలు చేసి డేరింగ్ అండ్ డాషింగ్ అనిపించుకున్నారు. ఒకవైపు ఎన్టీఆర్, మరోవైపు ఏఎన్నార్ తమదైన పంథాలో సినిమాలు చేస్తుంటే, వాళ్లకు పోటీగా విలక్షణమైన చిత్రాలు అందిస్తూనే, భారీ సంఖ్యలో సినిమాలు చేసి ఇండస్ట్రీ కళకళలాడేలా చేశారు కృష్ణ. రోజుకు 3 షిఫ్టులు పనిచేస్తూ టాలీవుడ్ కార్మికులకు అన్నం పెట్టారు. కృష్ణ సినిమాలు చేసినన్ని రోజులూ ఏ కార్మికుడూ ఖాళీగా లేడు. చివరికి షూటింగ్ గ్యాప్‌లో సేదతీరే టైమ్‌లో కూడా కృష్ణ నిద్రపోయే సీన్లను తీసేవారు మేకర్స్.

ఇక ప్రయోగాల విషయానికొస్తే తెలుగులో తొలి జేమ్స్‌బాండ్ సినిమా (*గూఢచారి 116*), తొలి తెలుగు కౌబాయ్ సినిమా (మోసగాళ్లకు మోసగాడు), తొలి ఫుల్ స్కోప్ సినిమా (అల్లూరి సీతారామరాజు), తొలి 70ఎంఎం సినిమా (సింహాసనం), తొలి ORW రంగుల చిత్రం (గూడుపుఠాణీ), తొలి ఫ్యూజీ రంగుల చిత్రం (భలే దొంగలు), తొలి సినిమాస్కోప్ టెక్నోవిజన్ (దొంగల దోపిడీ) లాంటి ఎన్నో ప్రయోగాలు కృష్ణ



నుంచి వచ్చినవే. అంతేకాదు, తొలిసారి ఒక తెలుగు పాటకు నేషనల్ అవార్డ్ వచ్చింది కూడా కృష్ణ సినిమాతోనే. అదే అల్లూరి సీతారామరాజు. ఈ టెక్నాలజీస్‌తో పాటు డీటీఎస్‌ను కూడా టాలీవుడ్‌కు పరిచయం చేసిన ఘనత కృష్ణకు దక్కుతుంది.

దర్శకుడిగా కూడా 16 సినిమాలు తీశారు కృష్ణ. కొత్త కొత్త గాయకుల్ని పరిశ్రమకు పరిచయం చేశారు. లెక్కలేనంతమంది హీరోయిన్లను ఇండస్ట్రీకి తీసుకొచ్చారు. ఇండస్ట్రీ ఎవరో ఒకరి సొత్తు కాదు అనే అభిప్రాయం కృష్ణతో స్థిరపడింది. తన కెరీర్‌లో వంద మందికి పైగా దర్శకులతో పనిచేశారు కృష్ణ. అత్యధికంగా కేఎస్ఆర్ దాస్ దర్శకత్వంలో 31 సినిమాలు చేశారు. ఆ తర్వాత విజయనిర్మల దర్శకత్వంలో నటించారు. చంద్రశేఖర్‌రెడ్డి, కోదండరామిరెడ్డి, రాఘవేంద్రరావు, దాసరి దర్శకత్వంలో ఎక్కువ సినిమాలు చేశారు.

### కుటుంబ జీవితం

తన 19వ ఏట ఇందిరాదేవిని పెళ్లాడారు కృష్ణ. వీరికి ఐదుగురు సంతానం. కుమారులు రమేష్





బాబు, మహేష్‌బాబు. ముగ్గురు కుమార్తెలు పద్మావతి, మంజుల, ప్రియదర్శిని. వీళ్లలో ముందుగా నటుడిగా మారింది రమేష్‌బాబు. కెరీర్ స్టార్టింగ్‌లో సక్సెస్ లు అందుకొని తర్వాత నిర్మాతగా మారారు. ఇక మహేష్‌బాబు సంగతి అందరికీ తెలిసిందే. సూపర్ స్టార్‌గా తండ్రికి తగ్గ తనయుడు అనిపించుకున్నాడు. మంజుల కూడా నటిగా, నిర్మాతగా చేశారు. మిగతావాళ్లంతా సినిమాలకు దూరంగా ఉన్నారు. ఆ తర్వాత విజయనిర్మలను పెళ్లి చేసుకున్నారు కృష్ణ.

### ఎన్నో సినిమాలు... మరెన్నో అవార్డులు...

వందల కొద్దీ సినిమాలు చేసిన కృష్ణ, మినిమం గ్యాప్‌లో బ్లాక్ బస్టర్లు అందుకున్నారు. ఒకవైపు ప్రయోగాలు చేస్తూనే, మరోవైపు సక్సెస్‌లు అందుకోవడం ఆయనకే చెల్లింది. *గూఢచారి 116, అవే కళ్లు, మోసగాళ్లకు మోసగాడు, పండంటి కాపురం, దేవుడు చేసిన మనుషులు, మాయదారి మల్లిగాడు, మీనా, అన్నదమ్ముల సవాల్, గాజుల కిష్టయ్య, అల్లూరి సీతారామరాజు, హేమాహేమీలు, ఘరానా దొంగ, చుట్టాలున్నారు జాగ్రత్త, ఊరికి మొనగాడు, బంగారు భూమి, కృష్ణావతారం, ఈనాడు, ముందడుగు, అడవి సింహాలు, శక్తి, ప్రజారాజ్యం, అగ్నిపర్వతం, వజ్రాయుధం, పచ్చనికాపురం, సింహాసనం, జయం మనదే, ముగ్గురు కొడుకులు, వారసుడు, నంబర్*

వన్, అమ్మ దొంగ... ఇలా చెప్పుకుంటూపోతే కృష్ణ కెరీర్‌లో లెక్కలేనని సూపర్ హిట్స్, బ్లాక్ బస్టర్లు కనిపిస్తాయి.

హిట్ వచ్చినప్పుడు పొంగిపోవడం, ఫ్లాప్ వచ్చినప్పుడు కుంగిపోవడం కృష్ణకు తెలియదు. సినిమాలు చేసుకుంటూపోవడమే ఆయనకు తెలిసిన విద్య. ఈ క్రమంలో నిర్మాతలకు నష్టం రాకుండా జాగ్రత్తపడే వారు. ఎంతోమంది నిర్మాతల్ని ఆదుకున్నారు. సగం పారితోషానికి సినిమాలు చేసిన సందర్భాలున్నాయి. కొన్నిసార్లు పారితోషికాన్ని వెనక్కి ఇచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి.

5 దశాబ్దాల పాటు ఇండస్ట్రీని ఏలిన కృష్ణ, తన కెరీర్‌లో 360కి పైగా సినిమాలు చేసి సూపర్ స్టార్ అనిపించుకున్నారు. తన సినీ ప్రయాణంలో లెక్కలేనన్ని అవార్డులు అందుకున్నారు. పద్మభూషణ్ నుంచి నంది అవార్డులు, ఎన్టీఆర్ నేషనల్ అవార్డులు, ఫిలింఫేర్ అవార్డులు, లైఫ్ టైమ్ ఎచీవ్‌మెంట్ అవార్డులు అందుకున్నారు.


### తీరని కల

కృష్ణకు ఒక తీరని కోరిక ఉంది. అదే ఛత్రపతి శివాజీ సినిమా. ఈ పాత్రతోొక సినిమా చేద్దామని కృష్ణ చాలా ప్రయత్నించారు. కానీ అది సాధ్యం కాలేదు. అలా తన కెరీర్‌లో ఈ పాత్రతో సినిమా చేయకుండానే కన్నుమూశారు కృష్ణ. నిజానికి ఛత్రపతి శివాజీ సినిమా కోసం కృష్ణ చేయని ప్రయత్నం లేదు. ఒక వైపు వరుస సినిమాలతో బిజీగా ఉంటూనే, మరోవైపు శివాజీ సినిమా కోసం ఆయన చర్చలు జరిపేవారు. అలా ఛత్రపతి శివాజీ సినిమా చేయాలని కెరీర్‌లో మూడు సార్లు ప్రయత్నించారు. కానీ ప్రతిసారి ఆయన ఫెయిల్ అయ్యారు. ఒక సందర్భంలో సినిమా ఓపెనింగ్ వరకు వచ్చి ఆగిపోయింది. సరైన స్క్రిప్ట్ సెట్ కాకపోవడం వల్లనే ఈ తన డ్రీమ్ ప్రాజెక్టును సాకారం చేసుకోలేకపోయారు కృష్ణ. అయితే ఒక సినిమాలో శివాజీ గెటప్ వేసి ముచ్చట తీర్చుకున్నారు.

### అమ్మ కోసం సినిమా

ఇక కృష్ణ కెరీర్‌లో మరో ప్రత్యేకమైన చిత్రం ముగ్గురు కొడుకులు. కృష్ణ, రమేష్‌బాబు, మహేష్ బాబు కలిసి నటించిన తొలి సినిమా ఇది. ఈ సినిమా కృష్ణకు అంత ప్రత్యేకంగా మారడానికి '888 కారణం ఉంది. అదేంటంటే.. కృష్ణ తల్లి నాగరత్నమ్మ కోరిక ఉంది. నాగరత్నమ్మకు ముగ్గురు కొడుకులు. దీంతో ముగ్గురు కొడుకుల కథతో కృష్ణ ఒక సినిమా చేస్తే చూడాలనే కోరిక ఆమెకు ఉండేది. దీనికోసం ఆమె తన ప్రయత్నాలు తాను చేశారు కూడా. చివరికి తల్లి కోరిక తెలుసుకున్న కృష్ణ, స్వయంగా తనే రంగంలోకి దిగారు. పరుచూరి బ్రదర్స్‌ను పిలిచి కథ సిద్ధం చేయమన్నారు. కానీ మంచి కథ సెట్ కాలేదు. అదే టైమ్‌లో పీసీ రెడ్డి చెప్పిన కథ కృష్ణకు నచ్చింది. ఆ కథకు పరుచూరి బ్రదర్స్‌తో డైలాగ్స్ రాయించారు. ఆ స్క్రిప్ట్‌ను స్వయంగా తనే డైరక్ట్ చేశారు కృష్ణ. నిర్మాతగా తల్లి పేరు వేశారు. అలా తొలిసారి ముగ్గురు కొడుకులు సినిమాతో కృష్ణ, రమేష్, మహేష్ తెరపై కనిపించారు. ఆ సినిమా పెద్ద హిట్టయింది కూడా. వంద రోజుల ఫంక్షన్ కూడా ఘనంగా చేశారు.






# సిసలైన మల్టీస్టారర్ హీరో

## ఎన్టీఆర్, ఏఎన్నార్ తదితరులతో 32 చిత్రాలు ఒక్క శోభన్‌బాబుతోనే 15 సినిమాలు వెండితెర కృష్ణార్జునులుగా వారికి పేరు



మల్టీస్టారర్ సినిమా అంటే ఇపడు హీరోలు తమ ఇమే జని పక్కన పెట్టి కలిసి నటించడం గొప్ప విషయంలా అనిపిస్తోంది. కానీ... అప్పట్లోనే కృష్ణ మల్టీస్టారర్ చిత్రాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచారు. 'ఫలానా హీరోతో అయితే నటించను' అని ఒక్కసారి కూడా నిర్మాతల్ని ఇబ్బంది పెట్టలేదు. నిజం చెప్పాలంటే సోలో హీరోగా కంటే, మరో హీరోతో నటిస్తున్నప్పుడే సెట్లో ఆయన ఎక్కువ ఎంజాయ్ చేసేవారు. అందుకే ఆయనున్చి ఏకంగా 32 మల్టీస్టారర్ సినిమాలొచ్చాయి. ఎన్టీఆర్, ఏఎన్నార్, శోభన్‌బాబు, కృష్ణంరాజు, చిరంజీవి, రజనీకాంత్, సుమన్... ఇలా చిత్రసీమలోని దాదాపు అందరు హీరోలతోనూ కలిసి నటించిన ఘనత కృష్ణకే దక్కుతుంది. శోభన్‌బాబుతో అయితే ఏకంగా 15 సినిమాలు చేశారు. అది కూడా రికార్డే. వీరిద్దరినీ వెండితెర కృష్ణార్జునులు అనేవారంటే... ఈ కాంబినేషన్ క్రేజ్ ఏపాటిదో ఊహించొచ్చు. ఎన్టీఆర్‌లో ఆరు సినిమాలు చేశారు. కృష్ణ. అందులో దేవుడు చేసిన మనుషులు సూపర్ డూపర్ హిట్‌గా నిలిచింది. ఏఎన్ఆర్‌తో అక్కాచెల్లెళ్లు, ఊరంతా సంక్రాంతి, హేమాహేమీలు, గురుశిష్యులు, చిరంజీవితో తోడుదొంగలు, రజనీకాంత్‌తో ఇద్దరు అసాధ్యులే- ఇవన్నీ మల్టీస్టారర్లుగా నిలిచాయి. 'నడిగర్ తిలకం' శివాజీ గణేశన్‌తో కలిసి నటించే అరుదైన అవకాశం కూడా కృష్ణను వరించింది. కృష్ణత్రయంగా పేరు పొందిన కృష్ణ, కృష్ణంరాజు, బాలకృష్ణలు కలిసి సుల్తాన్ సినిమాలో నటించారు. మహేష్ హీరో అయ్యాక... తనతో మూడు సినిమాల్లో భాగం పంచుకొన్నారు కృష్ణ.



అయితే ఆ వేడుకకు కొన్ని రోజుల ముందు కృష్ణ తల్లి కాలంచేశారు.

## రాజకీయాల్లోను ముద్ర

తెలుగుతెరపై సూపర్ స్టార్‌గా, ప్రయోగాల వీరుడిగా పేరు తెచ్చుకున్న కృష్ణ, రాజకీయాల్లోకి కూడా వెళ్లారు. అక్కడ కూడా అదే దూకుడు చూపించారు. అనుకున్నదే తడవుగా రంగంలోకి దూకే కృష్ణ, ఇలా రాజకీయాల్లోకి ఎంటరై, అలా ఎంపీ అయ్యారు. ఎంత త్వరగా రాజకీయాల్లోకి వచ్చారో, అంతే త్వరగా వాటికి దూరమయ్యారు కూడా.

నిజానికి టాలీవుడ్ నుంచి కృష్ణ, ఎన్టీఆర్ ఒకేసారి రాజకీయాలు ప్రారంభించారు. ఒక దశలో జై ఆంధ్ర ఉద్యమానికి బాహాటంగా మద్దతిచ్చి, ఎన్టీఆర్ అభిమానాన్ని చూరగొన్నారు కృష్ణ. అయితే ఆ తర్వాత జరిగిన రాజకీయ పరిణామాలతో ఎన్టీఆర్-కృష్ణ మధ్య రాజకీయంగా దూరం పెరిగింది. అదే టైమ్‌లో ఇందిరాగాంధీ మరణం తర్వాత రాజీవ్ గాంధీ పొలిటికల్‌గా యాక్టివ్ అయ్యారు. ఆయన కృష్ణను ప్రోత్సహించడం మొదలుపెట్టారు. అలా ఎన్టీఆర్ కు దూరమవ్వడం, కాంగ్రెస్‌కు దగ్గరవ్వడం చకచకా జరిగిపోయాయి.

రాజీవ్ గాంధీ ప్రోత్సహంతోనే 1989లో ఏలూరు నుంచి ఎంపీగా పోటీచేసి భారీ మెజారిటీతో గెలిచారు కృష్ణ. అయితే ఆ తర్వాత కొన్నాళ్లకే రాజీవ్ గాంధీ హత్యకు గురయ్యారు. మధ్యంతర ఎన్నికలొచ్చాయి. ఆ ఎన్నికల్లో కృష్ణ ఓటమి చవిచూశారు. ఆ తర్వాత పూర్తిగా ప్రత్యక్ష రాజకీయాలకు దూరమైన కృష్ణ చివరి వరకు కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగారు. కాకపోతే, ఎన్టీఆర్‌ని తన అభిమాన హీరోగా చూశారు. రాజకీయంగా విభేదించినా ఎన్టీఆర్‌ని బాగా అభిమానించారు. దేవుడు చేసిన మనుషులు కూడా తీశారు ఎన్టీఆర్‌తో.

## స్టూడియో... బ్యానర్

హైదరాబాద్‌లో పరిశ్రమ స్థిరపడేందుకు ఏఎన్నార్, ఎన్టీఆర్ తర్వాత ఎక్కువ చొరవ చూపిన హీరో కృష్ణ. 1970లోనే పద్మాలయా బ్యానర్ స్థాపించి సినిమాలు నిర్మించిన కృష్ణ ఆ తర్వాత హైదరాబాద్ లో పద్మాలయా స్టూడియో నెలకొల్పారు. సినిమాలో సంపాదించిన డబ్బు సినిమాల్లోనే పెట్టిన అరుదైన సినిమా హీరో... కృష్ణ.

## మంచి మనసు

కృష్ణలాంటి మంచి మనసు, కల్మషం లేని మరో హీరో లేరు అంటే అతిశయోక్తి కాదు. ముక్కు సూటిగా మాట్లాడడం ఆయన నైజం. సినిమా పొతేపోయింది అని ధైర్యంగా చెప్పేవారు. వేరే హీరోల సినిమా బాగుంటే బహిరంగంగానే పొగిడేవారు. ఎవరినీ శత్రువులుగా చూడలేదు. ఎవరినీ తక్కువ చెయ్యలేదు. తన సీనియర్లు అయిన ఎన్టీఆర్, ఏఎన్నార్ తోనూ నటించారు. తన కాలం హీరోలైన శోభన్‌బాబు, కృష్ణంరాజు కూడా కూడా చేశారు. తన జూనియర్స్ అయిన నాగార్జున, బాలకృష్ణతోనూ నటించారు.

ఆయన ఈ లోకంలో లేకపోయినా, తన సినిమాలతో నిత్యం పలకరిస్తూ, ప్రేక్షకుల గుండెల్లో సూపర్ స్టార్‌గా కలకాలం నిలిచిపోతారు. నిజమైన సూపర్ స్టార్... కృష్ణ. అభిమానులకు, నిర్మాతలకు ఆయన దేవుడులాంటి మనిషి. ❀



* చందు శైలజ

# పిల్లలు–ఆదివారాలు

పిల్లల్ని పెంచడమనేది నాకెప్పుడూ చేతకాని విద్యే!

వాళ్లిద్దరూ చిన్నపిల్లల్లా ఉన్నపుడు, ఆదివారం వస్తోందంటే నాకు కంగారొచ్చేది.

ఆ రోజు ప్రశాంతంగానే తెల్లారుతుంది.

ఉదయం చల్లగా ఉన్నపుడు ఇద్దరూ శాంతంగానే ఉండేవారు.

బాల్కనీలో నిలబడి, చెట్ల మీద పిట్టల గురించి స్నేహంగానే చర్చించుకునే వారు. తొమ్మిదింటి వరకూ కూడా బాగానే ఉంటుంది.

వాళ్లకు తోచుబడి కాకపోవడం, బోరు కొట్టడం మొదలయ్యేసరికి పదవుతుంది.



బోరు కొట్టడమేమిటో మా చిన్నతనంలో మాకు తెలిసేది కాదు. పరీక్షలకు టెన్షన్ పడాలని, ఏదో 999క టైములో బోరు కొట్టాలని తెలిసే సరికి మెడిసిన్ మూడో సంవత్సరంలో ఉన్నాను.

ఎండెక్కినకొద్దీ చిటపటలు మొదలయేవి. నిష్టూరాలు, అలకలతో ప్రారంభమై, అవి పెద్దగా సంతృప్తినివ్వక వస్తువులతో దాడులు జరుపుకునే వారు. ద్వంద్వ యుద్ధాలకు తలపడి, హాల్లో నేల మీద దొర్లుతూ తన్నుకుని, చివరిలో భౌతిక గాయా లకు ఆయింటు మెంట్లు పూసుకునే వారు.

దాదాపు అన్ని ఆదివారాలకూ అదే గతి.

*

ఒకానొక ఆదివారం. అంతా చల్లగా, ప్రశాంతం గానే ఉంది.

కంప్యూటర్‌లో అ ఆ లు దిద్దే రోజులు. నాకోసమని ఒక అకౌంట్ తెరుస్తుంటే, యూజర్ నేమ్ ఏం పెట్టుకుంటావని అడిగింది.

నా పేరే!

పాస్‌వర్డ్ ఏంటన్నది.

మాచింగ్‌లా పడి ఉంటుందని అదే టైప్ చేశాను.

మూర్ఖురాలా, యూజర్ నేం, పాస్‌వర్డు ఒకటే ఉండకూడదే అన్నది.

నాకెంతో అవమానంగా అనిపించింది.

సరే ఏం పెడదాము?

అటూ ఇటూ చూస్తే, కాళ్ల దగ్గర పడుకుని ఉంది మా కుక్క.

ఏదో ఆ డబ్బా ముందు కూర్చున్నదీవిడ. ఎప్పటికి అవుతుందో ఏంటో అన్నట్టు నాకేసి చూస్తోంది.

దీని పేరు పెడదాం అని రాంపీ అనిపెట్టా.

రాంపీ స్ట్రాంగ్ కాదన్నది కంప్యూటర్.

మా కుక్క బలంగా లేకపోవడమేంటీ? రోజూ దానికి చికెన్, మటన్ పెడుతుంటేనూ. పైగా మొన్న తెల్లవారుజామున వాకింగ్‌కు తీసుకెళ్తే, వాడెవడిదో పిక్క పీకి పెడతానంటూ పేచీ పెట్టుకుని పరిగెత్తింది కూడా.

అమ్మలూ, పాస్‌వర్డ్ స్ట్రాంగ్‌గా ఉండాలంటే ఏం చెయ్యాలి?"

దానికి కాపిటల్ లెటర్స్, నంబర్స్ కలుపు. ఇంతకూ ఏం పెడుతున్నావూ?

నీ పేరే అమ్మలూ కిటుకు చెప్పినందుకు కృతజ్ఞతగా!

ఏదో గది నుండి, గబుక్కున ఎదురుగా ప్రత్యక్ష మయాడు పిల్లవాడు. తోడుగా చేతిలో ఒక బొమ్మ పిల్ల.

అక్క కన్నా చిన్నవాడు.

నీకెప్పుడూ అక్క అంటేనే ఇష్టం అన్నాడు నిష్టూరంగా.

గొంతులోనూ, కళ్లలోనూ ఒక చెమ్మాడు దుఃఖం!

చామనచాయ బుగ్గలు, గులాబి రంగు పెదవులు ఎమోషనల్‌గా వణుకుతున్నాయి.

సరేలే, రా! నీ పేరే పెడతా! అని దగ్గరకు లాక్కుని జుట్టుని చింపిరి చేస్తూ assure చేశాను.

నవ్వుకుంటూ నా పక్కనే నిలబడ్డాడు.

అమ్మా, మొదట నాపేరే అన్నావు. మారిస్తే ఊరు కునేది లేదు. తన గది నుండే శాసించింది పిల్ల.

వీడు వెంటనే చంకలో బొమ్మని నేలమీద జార విడిచి, తను కూడా నేల మీద వెల్లికిలా పడి, నీకు అక్కంటేనే ఇష్టం. నేనిష్టం లేదు. ఏడుస్తూ నిరసన తెలియజేస్తున్నాడు.

అదేం లేదు. ఇద్దరూ ఇష్టమే.

అయితే నా నేమ్ పాస్‌వర్డ్ పెట్టు, పెట్టు. గచ్చు మీద దొర్లుతున్నాడు.

ఇప్పుడే సుబ్బమ్మ శుభ్రంగా తుడిచి వెళ్లింది. మురికి వీపుతో నేలంతా రుద్దుతున్నాడే వీడు!

నేనొచ్చానంటేనా? జుట్టు పీకుతా వెధవా!

అదేమి తిట్టు, వీపు విమానం మోత మోగు తుందనో, వీపు చిట్లగొడతాననో తిట్టాలిగానీ అంటారా?

చిన్నతనంలో మా అన్నల మీద రోషమొచ్చి నపుడు వాళ్ల జుట్టు పీకాలనుకునేదాన్ని.

అప్పుడది కుదరలేదు. అందుకని, దాన్ని తిట్టులా మార్చి వాడుకుంటున్నా.

నేను పట్టించుకోవడం లేదని వీడు వేగం పెంచాడు. నా అటెన్షన్ పూర్తిగా తనవేపు తిప్పుకోవడం కోసం ఇంకా ఇంకా శరీరాన్ని మెలికలు తిప్పుతున్నాడు.

పాస్‌వర్డ్‌గా నా నేమ్ పెడితేనే... పెడితేనే, పెడితేనే అంటూ శోకావేశంతో ఫిట్స్ వచ్చినట్టు గిలగిలా కొట్టుకుంటూ ఏడుస్తున్నాడు. కళ్లెంట ధారలుగా కారిపోతున్నాయి.

సరే పెడతాను, రా! అన్నాను.

విచిత్రం. ఫిట్స్ ఆగిపోయాయి. చివ్వున లేచి నవ్వుకుంటూ నావైపొస్తున్నాడు.

నేల మీద బడ్డ బొమ్మ పిల్లని దులిపి చంకలో ఇరికించుకుని!

మా చిన్నతనంలో, మెడలో ఇత్తడి బిళ్ల వేసుకునే పధ్నాలుగు, పదిహేనేళ్ల పిల్లవాడికి కూడలిలో ఫిట్స్ వచ్చి పడిపోయేవారు. అందరూ గుమిగూడి పద్ధెని మిదో, ముప్ఫయ్యో బిందెల నీళ్లు, లెక్క ప్రకారం బాగా ఎత్తుమీంచి పోసేవారు. ఆ ఇత్తడి బిళ్ల మీద ఆ లెక్క అదీ వివరంగా రాసి ఉండేవి.

ఇప్పుడన్ని బిందెలనెక్కడ చూడగలం. సినిమాల్లో తప్ప.

మమ్మీకి ముద్దు పెట్టు, పెట్టూ అంటూ ఆ బొమ్మ పిల్లతో ముద్దులు పెట్టించాడు.

ఈ తతంగమంతా గది గుమ్మం దగ్గర నిలబడి మా అమ్మాయి చూస్తూ, "అమ్మా!" అన్నది.

ఆ 'అమ్మా'లో తన భావాలెన్నింటినో ఇమిడ్చింది. నా పక్షపాతబుద్ధిని , వంచనని తీవ్రంగా ఎండగట్టింది.

నా గుండెల్లో రాయి పడింది. దెబ్బతిన్న ఆ పిల్ల ఊరుకోదు. ఏదో చేస్తుంది.

ఇదొక ఇంటర్వల్ బాంగ్!

*

ఆ రోజుల్లో మా వాడికిద్దరు బొమ్మ పిల్లలుండేవారు.

అవి కవల బొమ్మలు. ఒకేలా ఉండేవి. జాగ్రత్తగా చూస్తే కొన్ని తేడాలు కనిపిస్తాయి.

ఒక పిల్ల లేత నిమ్మపండు రంగు గౌను రెండు పిలకలు వేసుకుని ఉండేది. దానికి ఫాటీ అని పేరు పెట్టాడు.

రెండవ పిల్ల గింగిరాల జుట్టు. గాలి కొదిలేసి ఉండేది. అది డాలీ!

ఫాటీ మొహంలో దట్టమైన అమాయకత్వం.

డాలీ మొహంలో దిట్టమైన దురహంకారం.

తను స్కూలు కెళ్లిన టైములో వీడిని వారెంతో మిస్ అయి మీద బడినట్లు సంభాషించేవాడు.

ఇదిగో డాడీ రాగానే మీద పడకూడదు.

బాట్టీరియాలుంటయ్యి. ఫాటీ, లంచ్ తిన్నావా? ఎగ్గేసుకున్నావా? అంటూ.

స్నానమయ్యాక ఇద్దర్నీ చెరో చంకన వేసుకుని నేనున్న చోటికి వచ్చేవాడు. నేను ముద్దు చెయ్యాలి.

నాయనమ్మ దగ్గర కూసుంటారా, సరే! అని నాకు చెరో పక్కన కూర్చోబెట్టేవాడు.

ఒకోసారి నాయనమ్మని. ఇంకోసారి అమ్మమ్మని, అప్పుడప్పుడు మమ్మీని.

వరసల విషయంలో అయోమయ పడుతుండేవాడు. తాను మాత్రం ఎల్లవేళలా తండ్రి పాత్రలోనే.

వాటికి జుట్టు దువ్వుతుండేవాడు. జడలేస్తుండేవాడు.

పైన టెర్రేస్ మీద షికారుకి తీసుకెళ్లేవాడు.

చిన్ని చిన్న పలకలు కొన్నాడు. తాను హోం వర్క్ చేసేప్పుడు ఆ పలకల మీద ఎ, బి, సి, డిలు రాయించేవాడు. ఒకటికి రెండు కూడితే మూడవుతుందనేవాడు. తప్పు చేసినపుడు దగ్గర్లో ఉన్న బల్ల ఎక్కించేవాడు.

రాత్రి నేను ఇంటికి రాగానే, ఆ పిల్లలిద్దరి ద్వారా తన ఆనందాన్ని వ్యక్తం చేసేవాడు. నిద్రపోయే టైములో వారిద్దర్నీ నాకిరుపక్కలా పడుకోబెట్టి అమ్మా పాపం డాలీకి, ఫాటీకి కథ చెప్పు అనేవాడు.

ఒక కప్ బోర్డ్‌లో వారిద్దరికీ పక్క అదీ ఏర్పాటు చేసి, పడుకోబెట్టేవాడు. డైనింగ్ టేబుల్ దగ్గర ఉన్న నాప్‌కిన్స్‌ని తెచ్చి చలి దుప్పట్ల వలె కప్పేవాడు. జోల పాటలు కూడా.

ఆ రోజుల్లో వచ్చే అడ్వర్టైజ్‌మెంట్లే ఆ పాటలు.

అప్పుడప్పుడు గౌను మురికి చేసుకుంటోందని, చెప్పిన మాట వినడంలేదని చిన్ని చిన్ని దెబ్బలు వేస్తుండేవాడు.

దాంతో పిల్లలకు జరాలొచ్చేవి.

అమ్మా, డాలీకి జరం కాలిపోతందంటూ వేళా పాళా లేకుండా వచ్చేవాడు మందు కావాలంటూ.

ఇహ అక్కతో జరిగిన తాజా యుద్ధం తర్వాత పలకడం మానేశాడు. ఆమెతో మాటలుగానీ, తక్కిన emotional అవసరాలేమీ లేవన్నట్టూ, ఎంతసేపూ ఆ బొమ్మలతోనే.

తనేదో మధ్యతరగతి కుటుంబీకుడిలా కొత్త బాధ్యతలతో సతమతమవుతున్నట్లు, అక్కకు దక్కని కొత్త హోదా తనకే దక్కినట్లు ఆమె ముందు హడావుడి పడేవాడు.

గొడ్రాలైన హీరోయిన్‌ని నిరాదరణ చేస్తూ, స్వంత సంతానపు సంతతో సతమతమయ్యే ఆడపడుచు కేరెక్టర్లాగా provokingగా ఉండేది వీడి ప్రవర్తన.

మరుసటి ఆదివారం సోఫాలో కూర్చుని, పొంగిన పూరీలు తింటున్న అక్క ముందు, బిడ్డ బొమ్మల్ని చెరో చంకన తగిలించుకుని అటూ ఇటూ పలుమార్లు విసా విసా తిరుగుతుంటే పిల్ల వీడి వేషాలు చూస్తోంది.

రాజనాల, ధూళిపాళలిద్దరూ ఆమె బుర్రలో కూర్చుని వ్యూహరచన చేస్తూ, సలహాలిస్తున్నట్లున్నది ఆ చూపు.

ఓనాడు వాడు స్కూలు కెళ్లబోతున్నాడు.

పిల్లాడు స్కూలు బస్ ఎక్కేవరకూ చూడాలని నేను కింది అంతస్తులో నిలబడ్డాను.

పిల్ల స్కూలు యూనిఫాంలో వచ్చి నా పక్కనే నిలబడి తమ్ముడికి చెయ్యూపింది.

ఏమిటీ సామరస్యం. మనసు కీడు శంకించింది.

ఏయ్, ఏమయ్యింది?

ఫాటీని పైన టెర్రేస్ మీద వాకింగ్‌కు తీసుకెళ్లా. అది పిట్టగోడ మీద కూర్చుంటానని గొడవ చేస్తే అక్కడే కూర్చోబెట్టా. నేను వెళ్తున్నా, బై అంటూ వెళ్లిపోయింది.

అమ్మలూ, ఎంత కోతివి నువ్వు. నిన్నసలూ! అంటుండగానే పైనుంచి ఏదో పడినట్లనిపించి, ఏమిటోనని చూస్తే,

ఫాటీ!

గుండె జారిపోయింది.

అమ్మో, నా కొడుకు బిడ్డ!

మా హాస్పిటల్ పక్కనే, రౌండ్‌గా ఉన్న మునిసిపాలిటీ సిమెంట్ డస్ట్ బిన్‌లో పడింది.

పారేసిన విస్తరాకులపై వెల్లకిలా పడుకుని ఆకాశం వంక నిశ్చలంగా చూస్తోంది.

దాని మొహంలో ఒకలాంటి నిశ్చింత!

అప్పుడే భార్య ఊరికిపోయినట్టూ, ఇంకా నెల వరకూ నిశ్చయంగా రాదని తెలిసిన భర్త తాలూకు నిశ్చింత!

స్కూలు బస్ వెళ్లిపోతుంటే, బస్సులోంచి వాడు నాకు చెయ్యూపుతున్నాడు. వాడు గనక కాస్త చూపు పక్కకు తిప్పి ఉంటే, ఎంగిలాకులపై విశ్రమిస్తున్న ఫాటీ కనిపించేదే!

నాకు పెరిగిన బీపీకి నేనున్న అంతస్తు నుండి దూకేస్తానేమోనన్న భయం వేసింది. తమాయించుకుని కిందకు పరిగెత్తాను.

అక్కడ రిసెప్షన్లో పేషంట్లు కూర్చుని ఉన్నారు.

డాక్టర్ మొహమ్మీద కంగారు కనిపించకూడదు కదా. అర్థాంతరపు చిరునవ్వొకటి అతికించుకుని, రిసెప్షన్‌లో ఉన్నవారి వంక చూశాను.

మా స్టాఫ్‌ని పంపించి ఆ ఫాటీని తీసుకు రండని చెప్పాలని నా ఆత్రం.

నన్ను చూడగానే ఒక పెద్దావిడ కదిలి నా వైపొచ్చింది.

"కోడల్ని ఎప్పుడు తీసుకు రమ్మంటా?"

"తీసుకురండి!"

"అసలేమీ తినట్లేదు. ఏదో ఒకటి చెయ్యాల."

"చేద్దాం."

"పాలు కూడా తాగట్లేదు, కుంకుం పువు ఏసినా తాగదే, ఆడనే బెడతది."



"పెడతది, పెడతది."

"యాప్లీసులన్నీ కుళ్లబెడతంది. వారం వారం మటన్ తెస్తనే ఉన్నాడు శివ. ఏం పెట్టినా రంగు పట్టదే!"

"పడుతుంది రంగు. రంగు పడుతుంది."

నన్ను చూసి పేషంట్లు లేచి వచ్చి తమ తమ చీటీలు చూపిస్తున్నారు. నేను ఓపీ చూసేందుకు రాలేదు, ఇంకో పావుగంట ఆగి వస్తానని చెప్పే వీలు లేదు. వారంతా వేరే ఊళ్ల నుండి వచ్చారు.

మధ్యలో ఖాళీ దొరికితే, ఆయమ్మతో చెప్పాను. ఇలా ఇలా, విస్తరాకుల మీద బొమ్మ పడి ఉంది. దాన్ని తెచ్చి, శుభ్రంగా ఉతికి ఆరబెట్టమని.

అక్కడ బొమ్మేమీ లేదమ్మా అన్నది చూసొచ్చి.

అటు వేపు వెళ్లి కిటికీ నుండి చూస్తే, మునిసిపాలిటి వాళ్ల ట్రాక్టర్ నిలబడి ఉంది. చెత్తంతా తోడి ట్రాక్టర్లో వేసుకుంటున్నారు.

ఇక ఫాటీని మర్చిపోవాల్సిందే!!!

సాయంత్రం వాడు స్కూలు నుండి వస్తాడు. పిల్ల లేదని తెలిస్తే... మా అమ్మకు ఫోన్ చేసి, జరిగింది చెప్పి పిల్లని కొన్నాళ్ల పాటు ఇటు పంపించొద్దని చెప్పాను. ఇద్దరూ ఒకే ఇంట్లో ఉంటే ఇక యుద్ధానికి రిఫరీగా కూర్చోవాల్సి వస్తుందని.

*

సాయంకాలం ఓపీలో ఉండగా, నా గది ముందు ఒక్క బిడ్డతో నిలబడ్డాడు.



మర్డర్ చేసిన మర్నాడు, పోలీసులొచ్చినట్టుంది నా పరిస్థితి. పేషంట్లందరూ వెళ్లే వరకూ ఆగి, లోపలికి వచ్చి,

"అమ్మా, ఫాటీ కనపట్టం లేదు."

"మంచం కింద దూరిందేమో."

"అంతా వెతికా, ఎక్కడా లేదు."

"ఎక్కడికిపోతుంది. అక్కడే ఉంటుందిలే," అంటూ కాసేపు బుకాయింపు మాటలు చెప్పా.

నాల్రోజులు గడిస్తే మర్చిపోతాడులే అనుకున్నాను గానీ, వాడు వెతుకుతూనే ఉండేవాడు.

ఆ రోజుల్లో వాడి బాధ చెప్పనలవి కాదు. ఉదయాన్నే లేస్తూనే అక్కే ఎక్కడో పడేసి ఉంటది. ఆమెతో ఎప్పటికీ మాట్లాడను. చెత్త మొహం, డాంకీ మొహం అని తిట్టుకుంటూ ఇల్లంతా మరోమారు వెతికేవాడు. వాటర్ టాంక్‌లోకి టార్చ్ వేసి చూసుకునే వాడు.

స్కూలుకా, వెళ్లక తప్పదు. ఏడుస్తూనే యూనిఫాం వేసుకోవడం, బాడ్జిలు, బెల్టులు పెట్టుకోవడం. సాక్సు తొడుక్కోవడం! అన్నీ ఏడుస్తూనే.

బిడ్డ తప్పిపోయిన తండ్రిలానే ఏడిచేవాడు.

సుబ్బమ్మగానీ, హాస్పిటల్ స్టాఫ్‌గానీ ఎదురు పడగానే కళ్లు తుడుచుకుని గంభీరంగా ఉండేవాడు.

ముఖానికి దుఃఖపు ముసుగుతో వెళ్తుంటే పోనీ స్కూలు మానెయ్యరా అని చెప్పాలనిపించేది. ముందు ముందు ఎన్ని దుఃఖాల నుండి కాపాడగలను. వెళ్లనీ. అనుకునేదాన్ని.

ఓనాడు మధ్యాహ్నం బొమ్మల షాపుకెళ్లి, షాప తనికి డాలీని చూపించి దీనికి జతగా ఇంకో బొమ్మని అమ్మారనీ, అది కావాలనీ చెప్పాను.

నేనడిగే బొమ్మ ఏంటో అతనికి త్వరగానే గుర్తు వచ్చింది కానీ, అది లేదన్నాడు.

విజయవాడలో అతని మేనల్లుడికి కూడా బొమ్మలషాపుందనీ, అక్కడ దొరుకుతుందేమో చూస్తామన్నాడు.

బాబ్బాబు, మీకు పుణ్యముంటుంది అదేదో చూడమన్నాను.

ప్రతి రోజూ ఓపీ కట్టేయగానే షాపుకెళ్లేదాన్ని బొమ్మ వచ్చిందా? అంటూ.

రోజూ నా గోల పడలేక నా ఫోన్ నంబర్ తీసుకున్నాడు షాపాయన.

ఓ బుధవారం ఫోనొచ్చింది, బొమ్మ వచ్చిందని.

ఆనాడు పొందిన రిలీఫ్ అంతా ఇంతా కాదు. షాపుకెళ్లి ఆ బొమ్మని కొని, మధ్యాహ్నం లంచ్ టైముకు స్కూలుకెళ్లాను.

మామూలుగా నేనెప్పుడైనా స్కూలుకెళ్తే, పరిగెత్తుకుంటూ వచ్చేవాడు. గేటు దగ్గర నిలబడ్డ నన్ను చూసి మామూలుగా నడుస్తూ వచ్చాడు.

కార్లో ఎక్కించుకున్నాను. కూర్చున్నాక వెనక సీట్లో ఎవరున్నారో చూడు అన్నా.

ఫాటీ. డూపని తెలియదు. వెంటనే దూకుతూ వెనక సీట్లోంచి దాన్ని తీసుకుని ఎక్కడికెల్లావు, ఎక్కడి కెల్లావు? అంటూ వళ్లో కూర్చో బెట్టుకుని ముద్దులు, ముక్కలు పెట్టాడు.

తాంక్సు చెప్పు, నాయనమ్మకు తాంక్స్ చెప్పు అంటూ నా మొహమ్మీద బొమ్మతో ముద్దులు పెట్టించాడు. పిల్ల కనిపిస్తే ఏడుస్తాడనుకున్నాను. విచిత్రంగా ఏడవలేదు. పిల్లల ముందు తను గంభీరంగా ఉండాలనుకున్నాడేమో.

ఎక్కడ దొరికిందీ?

టెర్రెస్ మీద లాండ్రీ బాస్కెట్లో ఉంది. బెడ్ షీట్స్‌తో పాటు సుబ్బమ్మ తీసుకెళ్లినట్టుంది. నువ్వేమో దాంట్లో చూడలేదు.

నేనింతవరకూ ఆడిన అబద్ధాలలో నాకు బాగా సంతృప్తినిచ్చిన అబద్ధం ఇదే! బాగా అతికినట్టుందని సంబరపడ్డాను. స్కూలు చుట్టుపక్కల ఓ అయిదు నిముషాలు తిప్పి మళ్లీ గేటు దగ్గర వదిలిపెట్టాను.

నాకెన్నో జాగ్రత్తలు చెప్పాడు. కప్ బోర్డుకు తాళం చేయించమన్నాడు. చివరిసారి ముద్దులు పెట్టి, అట్టా వస్తానని గొడవ చెయ్యకూడదు. నీకు యూనిఫాం కూడా లేదు. ఈవెనింగ్ వస్తా వస్తా చాక్లెట్లు, ఐసు క్రీములు తెస్తాగా, ఇప్పుడు నాయనమ్మతో ఇంటికెళ్లు. అని ఫాటీతో చెప్పి ఎగురుకుంటూ స్కూల్లోకి పోయాడు.

*

మళ్లీ ఆదివారం:

ఇద్దరికీ మాటల్లేవు గనక ప్రశాంత రాజ్యంలో సుఖంగా కాఫీ తాగుతూ పేపర్ చదువుతుంటే వచ్చాడు.

నాయనమ్మ పక్కన కూర్చోండి. కవల బొమ్మ లిద్దరినీ చెరో వైపున కూర్చుండబెట్టి, తనూ కూర్చున్నాడు.

ఫాటీని, డాలీని పలకరించు.

ఇద్దరి బుగ్గలూ వేలితో నొక్కి, ముద్దు నటించా.

ఎగ్ తిన్నారా, మిల్క్ తాగారా? పరామర్శించాను.

“అమ్మా...”

“ఏం నాన్నా?”

“ఇది మన ఫాటీయేనా?” అది వింటే నొచ్చు కుంటుందని కాబోలు నామీద బడి, చెవిలో గుసగుసగా అడిగాడు.

గుండె గుభేలుమంది. మీకు, షాపువాడికీ తప్ప, రహస్యం ఎవరికీ తెలియదు.

“ఎందుకొచ్చింది ఆ డౌట్?”

“మరి మరీ, ఫాటీ పిచ్చిది. అప్పుడెప్పుడో దుమ్ములో పడింది. గౌను మురికి చేసుకుంది. ఇప్పుడేమో క్లీన్‌గా ఉంది,” అంటూ కొత్త బొమ్మ గౌను చూపించాడు.

“ఓ అదా, మొన్న లాండ్రీ బాస్కెట్లో దొరికింది కదా, అప్పుడు గౌను బాగా మురికిగా వుందని బాపమ్మ సర్ఫేసి ఉతికింది.”

నావంకే తదేకంగా చూస్తున్న వాడి గుండు మీద ముద్దు పెట్టాను. పిల్లలిద్దర్నీ వళ్లో పెట్టాడు. వాళ్లక్కూడా గుండు ముద్దు దానాలు కానిచ్చాను.

వాడి మొహంలోకి చూశాను.

ఇంకా వాడి అనుమానం పోలేదు. పిల్లను పరి కించి చూస్తూనే ఉన్నాడు.

ఏనాడూ ముద్దు చెయ్యని తల్లి, అడక్కుండానే ముద్దులు కురిపిస్తుంటే అనుమానం రాదూ.

నయం. DNA టెస్ట్ చేయించమన్లేదు.



*చందు శైలజ ప్రాథమిక విద్యాభ్యాసం తెనాలిలో, వైద్యవిద్య గుంటూరు మెడికల్ కాలేజీలో, పోస్ట్ గ్రాడ్యుయేషన్ మణిపాల్‌లోను సాగించారు. ప్రస్తుతం ఓమన్‌లోని, ఒక గవర్నమెంట్ హాస్పిటల్‌లో గైనిక్ విభాగానికి హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్‌గా పనిచేస్తున్నారు. ఇద్దరు పిల్లలు- నైమిష, నీహార్ వైద్యవృత్తికి సంబంధించని రంగాలలో స్థిరపడ్డారు.*




# ఏవో...... కొన్ని గుర్తొస్తున్నాయి

## వంశీ

## ప్రేమించు పెళ్ళాడు 2

ఈ చైత్రవీణా ఝుంఝుమ్మనీ...' అన్న ఆ పాటని తన సొంత సినిమా అయిన ఆనందకుమ్మికి కంపోజ్ చేసుకున్న రాజా బాంబేలో రికార్డ్ చేసేరు. దాన్ని తెలుగులో చెయ్యమన్న నేను, 'కోరస్‌తో పలికించిన ఆబ్లిగేటోస్ వద్దు,' అంటే 'సరే' అన్నారు ఇళయరాజా గారు.

కానీ అలా చెయ్యడంవల్ల ఆ పాట ఫీల్ మొత్తం పోయింది. నేను చేసిన తప్పుకి ఇన్నేళ్లైపోయినా ఇప్పటికీ ఆ పాట విన్నప్పుడల్లా బాధపడుతుంటాను.

రేపా పాటలో కొంత పార్టు పాపికొండల్లోపల షూటింగు. ముఖ్యంగా పెద్ద హమ్మింగున్న థర్డ్ బీజీఎం.

లాంచీలు అవీ ఏర్పాటైనియ్యి. అయితే ఆ పాపికొండల్లోపలికెళ్లడం అదే మొదటిసారి. అక్కడ లొకేషన్లెలా గుంటాయో తెలీని నేను, 'ఇలాగ,' అంటా షాట్స్ ఏమీ అనుకోలేదుకానీ పాట వింటానే ఉన్నాను.

మొత్తం యూనిట్ జనాల్తో నిండిన రెండు లాంచీలు. వాటిల్లో పాడిపిరెడ్డి వీరాస్వామిగారి ఝాన్సీ రాణీ కూడా ఉంది. ఈ రెండింటికీ మధ్యన కట్టేసి ధవళేశ్వరం మెండా ఆదినారాయణగారి దగ్గర్నించి అద్దెకి తెచ్చుకున్న పెద్ద ఫంట్ మీద జెమ్ మూవీస్ వాళ్ల క్రెయిన్ కూడా ఉంది.

కొవ్వూరు లాంచీ రేవు (అది రాజమండ్రిలోనే ఉన్నా అలాగే పిలుస్తారు దాన్ని) లోంచి బయల్దేరుతుంటే నిశ్శబ్దమైన ఆ చీకటి గోదావరిలో సందడే సందడి. లాంచీ టాప్‌మీద కూర్చుని ప్రొడక్షన్ వాళ్లిచ్చిన టీ తాగుతా రాజమండ్రి దాటేసేక అప్పుడే తెలవారుతున్న వెలుగుల్ని చూస్తున్నాను. ఎప్పుడూ ఓడ ఎక్కని నేను నీళ్లలో ఇంత దూరం ప్రయాణం చెయ్యడం మొదటి సారి. అయితే, ఇలా రాజమండ్రి నించి భద్రాచలం దాకా లాంచీల్లో ప్రయాణాలు చేసింది బాపూ రమణలు. వాళ్లకి తోడూ నీడల్లాగెల్లింది సీతా రాముడూ, శ్రీపాద పట్టాభి. వాళ్లిద్దర్లో మొదటాయన్ని

మాతో రమ్మంటా బతిమాలే ధైర్యం, చనువూ నాకు లేవు. ఇంక రెండో మనిషి పట్టాభిగారు. సితార టైము నించీ నాకు పరిచయం. ఈ రాజమహేంద్రవరంలోనే ఏదో మంచి ఉద్యోగం చేస్తున్నాడాయన. మా ఏడిద నాగేశ్వర్రావుగారి నాటకాల మిత్రుడు. సితారలోనే కాదు ఇప్పుడీ సినిమాలో కూడా వేషం వేస్తున్నాయన్ని మాతో పాపికొండలు రమ్మని రిక్వెస్ట్ చేస్తే ఈవేళా స్తున్నారు.

ఆ లాంచీ టాపు ఆ డోరియారేకు మీద చతికిల పడిపోయి కూర్చున్న నా దగ్గరికొచ్చినా మిక్కిలినేని జగదీష్‌బాబు, "మొత్తానికిది గొప్ప ప్రయాణమయ్యా వంశీ," అన్నారు.

నాక్కూడా అలానే అనిపించింది.

"ఆ వయ్యారి గోదారమ్మా... పాట రోజూ వింటూనే ఉన్నాను తెల్సా?" అని బాపినీడుగారం టుంటే, "ఇదికూడా వినండి," అన్నాను.

లాంచీ కిందున్న వంటగదిలో ఫలహారాలు రెడీ అవుతున్నాయి. "మరి మధ్యాన్నానికెళ్లిపోగలమా ఆ పాపికొండలూ?"

"ఏమో! ఇక్కడ్నించి దూరంకదా! లంచ్ ఏర్పాట్లు కూడా లాంచీలోనే చేయించండి," అంటుంటే వచ్చిన రఘు, "ఇవాళ పెద్దగా వర్క్ జరుగుతుందనుకోను," అన్నాడు.

"నిజవేం. పిక్నిక్‌కెళ్తున్నాం అనుకో," అంటా నవ్వుతుంటే వింటా వెళ్లిపోయేడు. కాసేపటికొచ్చి నా పక్కనే చతికిలబడ్డ ఆ పట్టాభిగారు, "సీజన్ కాదుగానీ ఆవ పెట్టిన పనసపొట్టుకూర వండిస్తే భలే గుండును వంశీ," అన్నారు.

"సీజనైనా వండే మనుషులుండాలి గదండీ? చేపల పులుసులూ, ఇగురు కూరలూ తప్ప ఈ వంటోళ్లకి అలాంటి బ్రాహ్మణ వంటలు వచ్చామరి?" అన్నాను.

అవునంటా నవ్వేసిన పట్టాభిగారు, "మరి వా సుందరంగారైతే ఇరగ్గొట్టేస్తారు. ఆయన వంటలంటే ప్రాణంగదా బాపూరమణలకి," అన్నారు.

"వెజిటేరియన్ వంటలకి చాలా ఫేమస్సంటగదా ఆ సుందరంగారు?"

"ఫేమస్సని సింపుల్‌గా అంటావేంటీ...! గోల్డ్ మెడలిస్టు," అన్నారు.

"ఔను పట్టాభిగారూ... త్రయంబకం నుంచి మొదలై అన్నాచెల్లెళ్ల గట్టుదాకా వచ్చే ఈ గోదారి పొడుగు పదహారు వందల నలభై నాటికల్ మైల్సంట. కరక్టేనా? ఔనూ.... ధవళేశ్వరం ఆనకట్ట తర్వాత రెండు పాయలు కింద చీలిపోద్దికదా ఈ గోదావరి?"

"ఔను... గౌతమి యానాం అవతల సముద్రంలో కలిస్తే, వశిష్ఠ అంతర్వేదికతలున్న అన్నాచెల్లెళ్ల గట్టు దగ్గర కలుస్తుంది. సరే పాట తియ్యడం గురించి ఆలోచించకుండా ఈ గోదావరి గొడవంతా ఎందుకు నీకు?"

నవ్వేసిన నేను, "ఆ పాపికొండల్లోపలెలా గుంటదో తెలీదు ఆలోచించడానికీ... వెళ్లినా రెండు మూడు షాట్లు తీసేటప్పటికి చీకటి పడిపోద్దిగదా?" అన్నాను.

అవునంటా తలూపిన పట్టాభి, "పగలే చీకటిగా ఉండే ఆ పాపికొండల మధ్య అందాలు అలాగిలా గుండవు మరి," అన్నారు.



"ఆటినెప్పుడూ చూడని నేను ఏంటేంటో ఊహించుకుంటూ, "ఆ ట్రెయిన్లో ఒక షాటనుకున్నాను మరది వర్కవుటవుద్దో లేదో?" అంటుంటే వేడివేడి ఫలహారాలొచ్చేసినియ్యి.

ఆటినారగించడం అయ్యాక, "అసలీ గోదావరెలా పుట్టిందంట పట్టాభిగారూ?" అన్నాను.

"నారద, బ్రహ్మాండ పురాణాల్లోదైతే అరాకొరాగా తెల్సు నాకు."

"నాకేదీ తెల్దుగాబట్టి చెప్పండి," అని నేనంటుంటే ఆయన చెప్పబోయేది వినడానికి కొంతమంది చేరేరు.

"అసలీ గోదావరి పుట్టడానికి కారకురాలు జగన్మాతైన పార్వతీదేవి. ఇక్కడ మనిళ్లలోలాగే అక్కడ కూడా సవతుల గొడవ. తన శరీరంలో సగభాగమిచ్చినా భర్త ఈశ్వరుడు నెత్తిమీద పెట్టుకున్న ఆ సవితి గంగని భూలోకంలోకి తోసిపారెయ్యాలంటూ పట్టుబట్టిన పార్వతి కొడుకులైన వినాయకుడ్నీ, కుమారస్వామినీ పిల్చి మనసులో ప్రాబ్లమ్ చెప్పింది. దాంతో ఆళ్లిద్దరూ ఒక ఫేక్ డ్రామా ఆడ్డం మొదలెట్టారు.

"ఈ భూలోకంలో చాలా ప్రశాంతమైన బ్రహ్మగిరిలో ఉండే గౌతమమహర్షి, ఈ ప్రాంతానికి చాలా కరువు రావడంతో ఒక యజ్ఞం మొదలెడితే చూడ్డానికి రకరకాల లోకాల్నించొచ్చారు జనం.

"బాల మునుల్లా వేషాలేసుకున్న ఆ కొడుకులు, తల్లి పార్వతీమాత చెలికత్తె అయిన జయని వెంటేసుకుని భూలోకంలో గౌతమమహర్షి చేస్తున్న యజ్ఞం దగ్గరకొచ్చి మరో ఫేక్ డ్రామా మొదలెట్టారు," అంటా ఆగేరు పట్టాభిగారు.

"అదేంటండీ?" అన్నాను.

"గోవు వేషం వేసుకున్న ఆ జయ గౌతముడి పచ్చటి పంట భూమిలోకొచ్చేసి దాన్ని సర్వనాశనం చేసేసింది. అది చూసి చాలా కోపంతో విరుచుకుపడిపోయినా గౌతముడు ఒక మంత్రాన్ని వదిలాడా గోవు మీద.



"అంతే. దెబ్బకి చచ్చిపోయిందా గోవు. దాంతో యజ్ఞానికొచ్చిన గొప్పగొప్ప అతిధులు గోహత్యా పాతకుడి కింద గౌతముడిని లెక్కగట్టేసెళ్లిపోయారాళ్ల లోకాలకి. యజ్ఞం దగ్గర మారిపోయిన వాతావరణం చూసిన గౌతమ మహర్షి పిచ్చోడైపోయి ఆ మునివాటి కంతా కలతిరుగుతుంటే అక్కడికొచ్చిన బాలముని వేషంలోని వినాయకుడు, "మునిశ్రేష్టా! మహేశ్వరుడి జటాజూటంలో ఉన్న ఆ పావనగంగని తీసుకొచ్చి చచ్చిపోయున్న ఆ గోవుమీద జల్లితే ప్రాణమొచ్చి లేచి కూర్చుంటుంది," అనేటప్పటికి వెంటనే ఆ పని చేసేశాడు గౌతముడు. గోవు బ్రతికింది. పనైపోయిన తరువాత పిల్లలిద్దరూ వాళ్ల లోకానికి వెళ్లిపోయారు.

"అలా గౌతముడి కారణంగా భూలోకానికొచ్చిన గంగ గౌతమీనది అయ్యింది. గోవుకి ఆ రకంగా ప్రాణ దానం చేశాడు కాబట్టి గోదావరి అయ్యింది. కొంచెం అటుగా ఇటుగా ఇదీ ఈ గోదావరి తల్లి పుట్టడానికి వెనకాలున్న ఆ కథ," అంటా ఆపేరు పట్టాభిగారు.

విన్నవాళ్లంతా గోదారిమాతకు దణ్ణాలెట్టుకుంటా లేచెళ్లిపోయేరు.

కొండ్రుకోట, తూటిగుంట, శిరివాకలాంటి నది అంచునున్న గిరిజన గ్రామాలు దాటిన లాంచీలు పాపికొండల మధ్యలోకొచ్చేటప్పటికి మధ్యాహ్నం మూడు దాటినా అప్పుడే చీకటిపడిపోయినట్టుంది. రఘుని పిల్చిన నేను కెమెరాలో వైడ్ యాంగిల్ లెన్స్ వేసి క్రేన్ పైకి లేపాక 360 డిగ్రీలు పాపికొండలు మొత్తం తిప్పుతూ షాట్ తియ్యమన్నాను.

"తర్వాత?" అన్నాడు.

"ఆ థర్డ్ బీజియమ్‌లో వచ్చే పొడుగాటి హమ్మింగ్‌కి సింక్ చేస్తూ ఆడిస్తున్న భానుప్రియ కనుగుడ్ల షాట్ తియ్యి. డబుల్ ఎక్స్‌పోజర్," అన్నాను.

"టూసీ కెమెరాలో ఆ షాట్ కుదరదుగదా?" అన్నాడు.

"లేబ్‌లో శాండ్‌విచ్ చేయిస్తే ?"

"సరే అయితే," అంటా ఆషాట్ తీసేటప్పటికి చీకటిపడిపోయింది. అదీ మామూలు చీకటి కాదు. నల్లటి చీకట్లో నల్లటి అమ్మాయి కట్టుకున్న నల్లటి చీరంత చీకటి. పరమ చిక్కటి చీకటి.

తిరుగు ప్రయాణం కట్టాక మా దగ్గరకొచ్చినా పట్టాభిగారు, "మనం రాజమండ్రి వెళ్లేటప్పటికి తెల్ల వారురఝాము అయిపోవచ్చు," అన్నారు.


'ఎప్పుడూ లేదు ఈ షెడ్యూల్‌లో ఈ రోజు మొత్తంమీద ఒకే ఒక్క షాటు తీసేమా? రేపు మ్యూజిక్కిగానీ సింకైతే గొప్ప షాటని జనం మెచ్చు కుంటారేమో తెలవదుగానీ ఒక్కరోజులో ఒకే ఒక్క షాటా? ఇవాళ లాసైపోయిన వర్కుని రేపు కవర్ చేసి తీరాలి,' అనుకుంటా మర్నాడు కొవ్వూరు దాటేక వచ్చే కుమారదేవం ఊరు దాటేం.

గోదావరి అంచునున్న ఆ తుమ్మతోపు మధ్య పాటలో కొంత పార్టు తీసేక, 'పర్లేదు. బానే కవర్ చేశామీవేళ,' అనుకున్నాక రాత్రికా మహలక్ష్మి హోటలు రూమ్‌కొచ్చిన నేను ఇలా తలుపేసుకున్నానో లేదో, "ఒరే అబ్బూ! ఎక్కడ సచ్చేవురా?" అంటా అరుపులు. అది మా అమ్మ గొంతుగదా అనుకుంటా తలుపు తెరిచి చూస్తే కారిడార్లోంచెళ్తున్న ఆ భానుప్రియని అరుస్తా అడుగుతుంది, "మా అబ్బు చచ్చినోడు ఎక్కడున్నాడు?" అని.

మా అమ్మ ముందు నిలబడిపోయిన ఆ భానుప్రియకి ఏమీ అర్థంగాక, "మీ అబ్బు ఎవరూ?" అంది.

"మా అబ్బు... మెడ్రాసునించి మొన్నొచ్చి ఇక్కడే ఉంటన్నాడని పేపర్లో ఏసేరంట. మా ఊరి పొట్టి సుబ్బిరెడ్డిగారి సత్యం, సంతపేటలో కనపడి జెప్పేడు నాకు..." అంటా పెద్ద గొంతేసుకుని మాటాడేస్తుంటే గబగబా వెళ్లి తన రెక్క పట్టుకు నా గదిలోకి లాక్కొచ్చే సేను.

నేను పట్టుకున్న తన చేతిని నొక్కుకుంటా, "అలా లాగేత్తావేంట్రా ఎదవ సచ్చినోడా... ఇప్పుడు జబ్బగానీ ఇరిగిపోతే కట్టు గట్టించుకోనికి ఈ ఊళ్లో ఎక్కడికెళ్లాలి నేను?" అంటా అరుస్తుంటే బయటికెళ్లి పోతున్నాయా కేకలు.



"ఏ కబురూ చెయ్యకుండా ఎందుకు దిగిపోయా విక్కడికి?" అన్నాను.

"అడగడానికి నువ్వెవడివిరా సెట్టో సెంబాకారీ ఎదవా?... నా కొడుకు ఎక్కడికెళ్తే నేక్కడికికెళ్తాను!"

ఇప్పుడు మా ఊరెళ్లి రావడానికి కారొకటి కావాలి పంపమంటా ఆ ప్రొడక్షన్ స్వామితో చెప్పాక, "పదమరి బయల్దేరదాం," అన్నాను.

"ఎక్కడికీ?" అంది.

"పసలపూడి... మనింటికి," అన్నాను.

"వచ్చిందాన్ని కాసేపన్నా కూర్చుని మాటాడు కోనియ్యవా?"

"కార్లో మాటాడుకుందాం రా పొద్దున్నే షూటింగ్ గుంది నాకు."

"ఇంటికొచ్చేయ్. తినేసి, వాకిట్లో మడతమంచ వేసుకు పడుకుందూగానీ..."

"అలాగలాగే పద," అంటా కిందకి తీసుకొచ్చి కారెక్కిస్తుంటే, మా అమ్మ మాటలకి అరుపులకి చిత్రంగా చూస్తున్నారంతా.

బయల్దేరిన కారు ధవళేశ్వరం, కడియం దాటి ద్వారపూడి వంతెనెక్కి కుడిపక్కకి తిరిగేక మిగతా ఊళ్లు తగుల్తున్నాయి. నడుపుతున్న ఆ డ్రైవర్ని పలక రించిన మా అమ్మ, "నీ పేరేంట్రా కుర్రగే?" అంది.

"క్రిష్ణ అండి," అన్నాడా రాజమండ్రి లోకల్ డ్రైవరు.

"చూస్తుంటే మా అబ్బా నువ్వూ స్నేగితుల్లా గున్నారు. ఎప్పుడూ దెబ్బలాడుకోకండేం. ఒకోసారి మావోడు నోటికేదొస్తే అది అనేసినా నువ్వేం ఇదవ్వకొరే అబ్బాయ్," అంటుంటే ఏం మాటాడాలో అర్థం గావటంలేదా డ్రైవరు కృష్ణకి.

పసలపూడి ఊళ్లో ఉన్న ఇంటి ముందు మా అమ్మని దించెళుతుంటే, "అవునూ బస్సులో నన్ను రాజ మండ్రి తీసుకొచ్చిన ఆ సాలోళ్ల సాయిరాజేడీ?" అంటా అరవటం మొదలెట్టింది.

ఆ ముక్క విన్న నేను, అదోలాగైపోతా, "నే నెతికి పంపిస్తానుగానీ, మళ్లీ నువ్వెనకాలే బస్సెక్కొచ్చెయ్య కంటా," ఆ చీకట్లో తిరుగుముఖం పట్టేను.

తాపేశ్వరంలో ఉన్న ఆ పోలిశెట్టి సత్తిరాజుగారి మిఠాయి కొట్లో వీసె బరువు తూగే పెద్ద కాజాలు రెండూ, చిన్న కాజాలో నాలుగు కేజీలు కొని పార్సెలు చెయ్యమంటే అప్పుడే పాకంలోంచి తీసిన కాజా ఒకటి చిన్న పళ్లెంలో పెట్టి నాకిచ్చి రుచి చూడమన్నారాళ్లు. ఇదేంటంటే కస్టమర్స్‌కి ఇలాగిస్తాంలెండి అన్నారాళ్లు.

'అలాగే,' అనేసి తీసుకుని కొరికితే కాజాలోంచి కారిన ఆ సీనా పాకం నా గళ్ల చొక్కామీద కారిపో యింది. అంత గుల్ల, అంత రుచీ

అయిన ఆనాడా పాలిశెట్టి సత్తిరాజుగారు కనిపెట్టిన కాజా ఏదో ఒకటి మట్టుకు తింటే ఏం సరిపోద్ది నోటికీ? వరసగా ఓ మూడు లాగించేశాక డబ్బులిచ్చేసి ఆళ్లు కట్టిచ్చిన పొట్లాల్తో బయల్దేరేను.

రాజమండ్రిలో ఆ మహాలక్ష్మి హోటలు కొచ్చేటప్పటకి రాత్రి పదయ్యింది. కారు దిగి లోపలికొస్తుంటే రిసెప్షన్ దగ్గర నిలబడున్న ఆ మేనేజర్ స్వామి కనిపించేడు.

ఆ రెండు కాజాలున్న పేకెట్ ఆ స్వామికిచ్చి ఇది కొంచెం హీరోయిన్‌గారి రూమ్‌లో ఇచ్చెయ్యమన్నాను.

"సరే" అని వెళ్తున్నతన్ని వెనక్కి పిల్చి, "ఇది నీకు," అంటా అందించానింకో కేజీబాక్సు.

పైనున్న నా రూమ్‌లోకెళ్లాక ఫోనెత్తి ఆపరేటర్‌తో భానుప్రియగారి రూమ్‌కి కనెక్ట్ చెయ్యమంటే చేసేడు.

అటువక్కన లిఫ్ట్ చేసినోళ్లు, 'హలో,' అనటంలేదు. 'ఎవరాపక్క?' అనటం లేదు. సైలెన్సు.

మాటాడ్డం మొదలెట్టిన నేనే, "ఏవండీ ఇప్పుడే మా పసలపూడెళ్లొస్తూ దార్లో కనిపించిన తాపేశ్వరంలో ఆగి మీరడిగిన వీసె కాజాలు రెండు పొట్లంగట్టించి తెచ్చి, మేనేజరు స్వామితో పంపేను. అతనిప్పుడొచ్చి బెల్ కొడతాడు," అంటుండగా వాళ్ల రూమ్‌లో మోగుతున్న బెల్ సౌండు విని ఫోన్ పెట్టేసేను.

బాగా రాత్రయ్యింది.

మా ఊర్నుంచొచ్చిన నాకు నిద్రపట్టడంలేదు. ఒకప్పుడు నేను కలతిరిగిన చీకటి వీధులూ, సందులూ ఇందాక కూడా చీకటిగానే కనపించినియ్యి. బహుశా ఆ టైములో కరెంటు లేకపోవటంవల్లేమో! అసలే పిచ్చిదాన్లా కనిపించే మా అమ్మ వయసు మీద పడ్డం వల్ల మరింత పిచ్చిదై పోయిందిప్పుడు. ఆనాడా ఇళయరాజాగారున్న ఈ మహాలక్ష్మి హోటలు గదిలో కల తిరుగుతున్నాను. చప్పుడు లేని ఆ వెలుగు చీకట్ల గదిలో మొదలైందేదో దిగులు. వెళ్లి కిటికీ తలుపు తెరిచేను.

పరిగెట్టే గోదావరికి బదులుగా చీకటి కనిపించింది. జె.పి. స్కార్ట్ మీద పరిశోధన చేస్తూ మధ్యలో ఆపేసి ఆత్మహత్య చేసుకున్న రేవతీదేవి రాసిన శిలాలోలిత గుర్తొస్తుంది.........

దిగులు
దిగులు దిగులుగా దిగులు
ఎందుకూ
ఎందుకో చెప్పేవీలుంటే
దిగులెందుకూ?

*

మర్నాడు పొద్దుట 'ఈ చైత్రవీణ...' పాట ఫస్ట్ బేక్‌గ్రౌండ్‌లో మిగిలిపోయిన స్లోమోషన్ షాట్ తియ్యడం కోసం పట్టిసీమ రేవులో దిగేం.

"ఈ షాటొక్కటీ ఇప్పుడెందుకు తీస్తున్నాం?" అడిగాడు రఘు.

"గోదాట్లోంచి రాజమండ్రి పేపరుమిల్లుకెళ్లే ఆ వెదుళ్లకట్టు రోజూ రాదుమరి," అన్నాను.

పూలగుత్తి పట్టుకుని కట్టు అంచుకి చివర్లో కూర్చున్న హీరోయిన్ దగ్గరకి పరుగెట్టుకుంటూ రావాలి రాజేంద్రప్రసాదు. అది స్లోమోషన్ షాట్.

"రన్నింగ్," అంటూ అరిచేడా హైస్పీడు మిచెల్ కెమెరా అసిస్టెంట్ కమలకణ్ణన్. అది విన్న నేను, "యాక్షన్," అన్నాక పరుగెట్టుకుంటా వస్తున్న ఆ ప్రసాదు, కాళ్లు జారి నీళ్లలోపడ్డాడు గానీ, మునిగినోడు మరి బయటికి రావటంలేదు.

అది చూసిన పడవలవాళ్ల కి అర్థమైపోయింది. అమాంతంగా దూకేసి నీళ్లు మింగేసిన ఆ రాజేంద్రప్రసాద్‌ని బయటికిలాగి, ఒడ్డుకి మోసుకొచ్చేరు.

అలాగే చూస్తున్న నేను, "లోతు ఎక్కువా అక్కడా?" అన్నాను.

"బాగా ఎక్కువండీ," అన్నాడో ముసిలోడు.

"ఏమాత్రముంటదో?"

"ఎంత కాదనుకున్నా వంద అడుగులకి తక్కువ ఉండదండి," అనడంతో మూర్ఛొచ్చినంత పనైంది అందరికీ.

దిగ్గుమని లేచి కూర్చున్న రాజేంద్రప్రసాదు, "అయ్యబాబోయ్," అన్నాడు.

'ఒన్‌మోర్ టేక్ వద్దు. చాలా రిస్కు. ఆ షాట్‌నే ఎడిటింగ్‌లో మేనేజ్ చేద్దాం,' అనుకుంటా అదే చెప్పేను రఘుతో.

ఆ షాకులో ఉన్న రాజేంద్రప్రసాద్ ఆ రోజంతా అదోలాగున్నాడు. ఆ నీళ్లలోంచి నన్నాళ్లు బయటికి లాక్కపోతే నా సంగతేంటీ అనుకుంటున్నాడేమో.

*

ఆ తర్వాత రోజు 'నిరంతరమూ వసంతములే...' పాట బిగినింగ్ మట్టుకి ఆ హెవ్‌లాక్ బ్రిడ్జి కింద తీసేం. ఆ తర్వాత సుత్తి వీరభద్రరావూ రాధాకుమారీ మీద సీను.

ఆ వీరభద్రుడి కేరెక్టరు జంధ్యాల సిన్మాల్లో కేరెక్టర్ల ఇన్‌స్పిరేషన్ కాదు ఆ జంధ్యాలగార్ని ఇమిటేట్ చేసిందే. సినిమా చూసినోళ్లక్కూడా ఇట్టే అర్థమైపోద్ది.

*

ఆవేళ తనుండే ఆ శ్రీదుర్గా లాడ్జి నుంచి ఆ సాయంత్రం నా రూమ్‌కొచ్చిన రాజేంద్రప్రసాదు షెల్ఫ్‌లో ఉన్న ఆ రకరకాల పచ్చళ్ల సీసాల్ని, సోమా కూల్డ్రింక్ పౌచ్‌లనీ చూసి, "అయ్యబాబోయ్! ఇవన్నీ ఎవరిచ్చారు మీకు?" అన్నాడు.

"బాపినీడుగారు. నాకోసం హైదరాబాదు నుంచి తెప్పించి, ఈ రూమ్‌లో సర్దించేరు," అన్నాను.

"ఎంతైంది ఖర్చు?" అడిగేడు.

"ఖర్చా, బిల్లూ ఏంటి ప్రసాదూ! నేనేం కావాలంటా పని గట్టుకుని అడగలేదుగదా ఆళ్లనీ?" అన్నాను.

అంతే... ఒక కాగితం తీసుకుని షెల్ఫ్‌లో ఉన్న పచ్చళ్ల పేర్లన్నీ రాసేసుకు పట్టుకెళ్లి బాపినీడుగారికిస్తా, "ఇవన్నీ అర్జంటుగా కావాలండీ నాకు. ఇవేగాదు మీ దగ్గరింకా ఉన్న పచ్చళ్లు మొత్తం కావాలి. ఒకోటీ ఒకో పెద్ద సీసా," అన్నాడు.

సిన్సియర్‌గా ఆ లిస్టు తీసుకున్నారు బాపినీడు గారు.

ఆ ప్రసాదు డిమాండ్ చేసినట్టు మూడోరోజుకల్లా పెద్ద పార్సిలూ, పొడుగాటి బిల్లూ అతని రూముకొచ్చినియ్యి.

బిల్లు చూసి గొల్లుమన్న రాజేంద్రప్రసాదు పరుగెట్టుకుంటా ఆ బాపినీడు రూమ్‌లోకెళ్లి, "ఇదేంటీ నాకు బిల్లు పంపారు...? ఆ డైరెక్టరు ఫ్రీగా పంపినట్టు చెప్పాడు... అతనికీ నాకూ తేడా ఏంటీ?" అన్నాడు.

నవ్వేసిన బాపినీడుగారు, "ఆ డైరెక్టరు మమ్మల్ని అడగలేదు. మేమే గిఫ్ట్ పంపేం. మీరు అడిగారు కాబట్టి మీకు అమ్మాం. అదే తేడా," అనేటప్పటికి అదోలాగై పోయిన ఆ హీరోకి ఇంకేం మాటాడాలో తొయ్యలేదు. తెరిచిన ఆ నోరు మరి ముయ్యలేదు. నెమ్మదిగా లేచి ఏ చప్పుడూ రాకుండా, 'అలాగా?' అన్న టైపులో నవ్వడం తప్ప.

*

"ఓదార్చిన జ్ఞాపకాలు
చేజార్చిన జ్ఞాపకాలు
నిదురించే జ్ఞాపకాలు
ఎదురించే జ్ఞాపకాలు...
రకరకాల అద్భుతాలు కనిపెడ్తున్నారే
జ్ఞాపకాల్ని వెనక్కి లాక్కొచ్చి
మళ్లీ మన కళ్లముందునిలబెట్టే అద్భుతం కనిపెడితే ఎంత బాగుడ్ను!" అన్నాను పొద్దుటే రైలు దిగి నా పక్క రూములో స్టే చేసిన నా తమిళ మిత్రుడు సంగిలి మురుగన్‌తో.

"చాలా బాగుంటది కానీ, దేవుడు మనకి కనిపించడం ఎంత అద్భుతమో జరిగిపోయింది వెనక్కి రావడం అంతే అద్భుతం. జరగాలని మనం తాపత్రయపడాలి తప్ప జరగదుగదా?" అన్నాడు మురుగన్.

'ఔను," అంటా ఆగిపోయిన నేను, "రష్యన్ డైరెక్టర్ ఆంద్రే టార్కొవ్‌స్కీ ఇవాన్స్ ఛైల్డ్‌హుడ్, నాస్టాల్జియా  అన్న పేర్లతో బాల్యంలో జ్ఞాపకాల మీద సినిమాలు తీసేడు," అంటా ఆగేను.

"జ్ఞాపకాలేంటీ... రాసింది బాగుండాలిగానీ ఎలాంటి విషయాన్నయినా కథలా రాయొచ్చుగదా?" అన్నాడు.

"ఔను... ఆమధ్య ఢిల్లీ ఫిల్మ్ ఫెస్టివల్లో 'చోక్' అన్న బెంగాలి సిన్మా చూశాను. అది పేపర్లో వచ్చిన న్యూసు. ఒక చిన్నపిల్ల కుడికంటికి కేన్సరొస్తే ఆ యంగ్ డాక్టర్ల నిర్లక్ష్యంవల్ల ఎడం కన్ను తీసేసేరు. దీనిమీద కథ," అంటా ఆగిన నేను, "నిన్న సాయంత్రం నాతో సినిమా చేద్దామని నెల్లూరునించొచ్చిన ఒక లాయరు గారికిదంతా చెబితే... మీరు చెప్పిన జ్ఞాపకాల మీద

కథ బాగుంటదేమో నాకు తెలీదుకానీ, మాకో మ్యూజికల్ లవ్‌స్టోరీ చెయ్యాలి," అన్నారు.

"మరి నువ్వేమనుకుంటున్నావ్?" అన్నాడు మురుగన్.

"జ్ఞాపకాలమీద చేద్దామని ఒక ఆలోచన. తర్వాత చాన్నాళ్లనించి అనుకుంటున్న ఒక కేరెక్టరుంది నా దగ్గర. నిజజీవితంలో ఎక్కడా మనకి కనిపించదు అది," అంటా ఆగేను.

"ఏంటదీ?" అన్నాడు.

"ఒక పాటలు పాడే పల్లెటూరు కుర్రోడు. మామూలుగా అయితే అపశృతిలో చాలా అసహ్యంగా ఉంటదాడి గొంతు. కానీ, ఉన్నట్టుండి మా గొప్పగా పాడేస్తుంటాడు. మరి దేన్ని చూస్తే ఆడికా మూడ్ వస్తుందో, ఆ గొంతు మారుతుందో ఆడికే తెలీదు... ఈ కేరెక్టర్‌ని పట్టుకుని కథ చేద్దామా? అనిపిస్తుంది. నువ్వేమంటావ్?" అన్నాను.

"ఇందాక అనుకున్నట్టు ఏ విషయాన్నైనా కథ చెయ్యొచ్చు. అయితే అవి రెండు రకాలు. ఇలాంటివి జరుగుతాయి అన్నది ఒకటి. ఇలాక్కూడా జరిగితే ఎంత బాగుణ్ణు అన్నది రెండోది. వీటిల్లో ఏది చేసినా రక్తికట్టి తీరాలి మరి. నువ్వనుకున్న ఆ కేరెక్టరు రెండో రకానికి చెందుతుంది," అంటా ఆగాడా సంగిలి మురుగన్.

"ఔను. జానపద కథలు కూడా నువ్వన్న రెండో కోవకే వస్తాయి... అంటే పరమ స్మార్ట్‌గా ఉండే హీరో పదిహేనుమంది పహిల్వాన్‌లని చితగ్గొట్టడం. హీరో మీద నుంచి బుల్‌డోజర్ వెళ్లిపోయినా దులుపు కుంటూ లేవడం. ఇవన్నీ కూడా ఆ కోవకే వస్తాయి గదా?" అన్నాడు సంగిలి మురుగన్.

"మరైతే ఆ ప్రొడ్యూసర్‌గారు మ్యూజికల్ లవ్ స్టోరీ కావాలంటున్నారు గాబట్టి ఆ జ్ఞాపకాల కథలు పక్కనబెట్టి ఇందాక చెప్పిన కేరెక్టర్‌ని పెట్టుకుని కథ అల్లే ప్రయత్నం చేస్తాను."

"చెయ్యి. లాజిక్‌ని కాసేపు పక్కనబెట్టి అది అద్భుతం అనిపించేలా చెయ్యి."

"ఈ షెడ్యూల్ చివరికొచ్చేసింది. మూడు రోజులూ నాతో ఉండు. కలిసెళ్లిపోదాం మద్రాసు," అంటే నవ్వేసినా సంగిలి మురుగన్, "సరే... గుడ్ నైట్ అయితే మరి," అంటా వెళ్లిపోయేడు.

ఐపోలేదింకా




Razberry's
Making Moments Memorable
YOUR DAY ... YOUR VISION
Weddings • Sweet 16
Social Events • Corporate Events
\Razberrys.Banquet.center
834 State Rt 12
Flemington, NJ, 08825
908-782-2379 • 908-399-9459
www.razberrys.net

కథ

* శ్రీనిధి యెల్లు

# ఎన్నాళ్లో వేచిన ఉదయం!



పాతికేళ్లు ఒక కాలచక్రానికి అలవాటు పడిన ఘటాన్ని తీసుకుని వచ్చి ఈ ఖండంలో పడేసాను. ధనుర్మాసం మొదలయ్యిందన్నారు. ఇక్కడేమో ఒకటే వర్షాలు, ఈదురు గాలులు. ముసురేసుకున్న ఆకాశం. ముఖం చాటేసిన సూరీడు. ఎంత మనసు కూడదీసుకున్నా, అంతలోనే చిరుచలి వెనువెంటనే చిరువేడి దోబూచులాడే పండుగ నెల పట్టిందని ఎట్లా అనుకునేది? మొన్న కాస్ట్కోలో మామిడికాయలు అమ్ముతుంటే ఉండబట్టలేక తెచ్చుకున్నా. చలి కాలంలో మామిడికాయ తింటూ బయట పడుతోన్న వర్షాన్ని చూస్తుంటే గందరగోళంగా అనిపించింది. పరిసరాలకి-అనుభూతులకీ-అభిరుచులకు మధ్యన సంబంధం తెగిపోయినట్లు.

ఊర్లో దామూమామ కొడుక్కి ఆస్ట్రేలియా వీసా వచ్చిందిట. ఇంకో పక్షి రెక్కలు రెపరెపలాడిస్తూ వలస పోవడానికి సిద్ధపడిపోతోంది. మా చిన్ననాటి పిల్ల గ్యాంగులోని ఆఖరి పిట్ట. ఇక ఊర్లో మిగిలినవారంతా పెద్దవాళ్లు, పసివాళ్లు, ఈ కాలానికి తగ్గట్టు జీతాలు తెచ్చిపెట్టే చదువులు రానివారు. మిగతావారంతా చదువనే ఆయుధం తీసుకుని జీవన వేటకి ప్రపంచం మీదకి బయల్దేరారు మరి. తప్పదు.

ఈ మధ్యన ఒక వార్త చదివా. అమెరికాలో పిల్లలు పుట్టిన తర్వాత ఆ పని, ఒత్తిడి తట్టుకోలేక ఉద్యోగాలు మానేసేవాళ్లు 43శాతం అంట. ఈ బాధ్యతలు తీరి పిల్లలు కాస్త పెద్దవారైయ్యాక తిరిగి పనుల్లోకి చేరేసరికి సుమారుగా పది సంవత్సరాల 'పనిచేసే' కాలం కరిగిపోతోందిట ఇక్కడి ఆడవాళ్లకు. ప్రకృతి ఎందుకో మరి యవ్వనం, పరిగెత్తి పరిగెత్తి పనులు చేసే సామర్థ్యం, పెళ్లి, పిల్లలూ అన్నిటిని ఒకేసారి ఇస్తుంది! ఇందులో ఏ విషయానికి ప్రాముఖ్యతనిస్తాం అనేదాన్నిబట్టీ ఉంటుంది జీవితం ఇహ. ఏంటో అనుకుంటాం కానీ ఇక్కడ ఆడవాళ్లపై తెలియకుండా ముందరి కాళ్లకు బంధాలు వేసే నియమాలు బోలెడు. మనకి చెప్పుకోడానికి ప్రతిభా పాటిల్‌గారైనా ఉన్నారు. వీళ్లకి అదీలేదు. అన్ని విషయాల్లోనూ కాస్త తక్కువ సమానమే మరి మగవారితో పోలిస్తే.

ఇక కట్టుకున్న వారితో వలస వచ్చినవారి సంగతి సరేసరి. ఏ పనీ చెయ్యడానికి వీలులేని పరిస్థితి. ఇప్పటివారైనా కాస్త నయం. ఒబామా పుణ్యమా అని వచ్చిన కొన్నాళ్లకి భాగస్వాములకు కూడా పనిచేసే అవకాశం వచ్చింది. అదీ ఈ మధ్యన 2015లో. అంతకుముందు వచ్చిన వారు ఏమి చేసే వారో మరి. ఎన్ని ఒంటరి నిముషాలు, గంటలు, పగళ్లు? ఫోన్లు, ఇంటర్నెట్ ఇంతలా రాకముందు, అలవాటైన ప్రపంచానికి దూరంగా ఎలా ఉండి పోయారో మరి. కాస్త అభిమానపడి పుసుక్కున ఒక చిన్న బ్యాగు సర్దేసుకుని ఏ రైలో, బస్సో ఎక్కి పుట్టిం టికి పోడానికైనా వీల్లేదే! ముసుగులో గుద్దులాటలాగా ఇక్కడిక్కడే, మాలో మేమే, మాతో మేమే పోరాడాలి. ఒంటరి ఏకాంత పోరాటాలు. ఆఁ పిల్లలు! ఈ చీకటిలో చిరుదివ్వెలు. పిల్లలే లేకపోతే ఎంతమంది తల్లులు దిక్కుతోచని వారైపోయేవారో.

సరే కాసేపు తనివితీరా ఈ చికాకుల గురించి మనవారితో చెప్పుకుని ఏడ్చి ముక్కు చీదేసుకుని భారం దింపేసుకుందామంటే, 'ఎవరెళ్లమన్నారమ్మా అంతలేసి దూరాలు? దేశభక్తి ఎక్కడికి వెళ్లిపోయింది? ఊరు మీద ప్రేమ ఎక్కడికి పోయింది? మీరు స్వార్థ పరులు. ఏ ఎండకా గొడుగు పట్టే రకాలు,' అని ఎండగట్టేస్తారు. సోషల్ మీడియాలో






*శ్రీనిధి యల్లల స్వస్థలం చిత్తూరు జిల్లా పీలేరు. సాయంకాలం కబుర్లు అనే బ్లాగు నిర్వహిస్తున్నారు. కథలు, వ్యాసాలు రాస్తుంటారు. 'అమెరికా అమ్మాయి' అనే పుస్తకాన్ని ఇటీవల ప్రచురించారు. ఇర్వింగ్, టెక్సాస్ లో నివాసం.*

పోస్టు కట్టి చాటింపేస్తారు. పుట్టుకతో వచ్చిన కళలని, చేతిలో ఉన్న విద్యని వదిలేసినప్పుడు ఉలకలేదు. మంచి కొలువులు అని చెప్పి గ్రామాలు దాటినప్పుడు ఏమీ అనలేదు, జిల్లాలు దాటినప్పుడూ చెప్పలేదు, రాష్ట్రాలు దాటినప్పుడూ పలకలేదు. దేశం దాటేసరికి మీవాళ్లం కాకుండా పోయామా? కలిసి పంచుకుని పెరిగిన బాల్యం అందరికీ ఒక్కటి కాదూ!

ఇక్కడ చూస్తే జిగేల్ జిగేల్ మనేలా రెడీలయ్యి పౌట్ ఫేస్‌తో సెల్ఫీలు దిగి ఆ పక్క వారిని ఉడికిద్దాం అంటే పరిగెత్తుకొచ్చే స్నేహాలే అన్నీ. 'పూవులేరి తేవే చెలి ఊసులాడుకుందాము, పున్నాగ పూలలా జాలువారే కబుర్లతో మాలలల్లుదాము,' అంటే, చిన్న గీత పక్కన పెద్ద గీతలు గియ్యకుండా, గిచ్చి గిల్లి ఏడిపించకుండా ఒక భుజం ఒక చెవి మనస్ఫూర్తిగా మనకిచ్చేవారు ఏరీ? ఒకవేళ మీకలాంటి అపురూప మైన నేస్తం దొరికితే, పాత పుస్తకంలో దాచుకున్న నెమలీకలాగా పదిలంగా చూసుకోండి, ఒకసారి తలచుకుని మీ అదృష్టానికి మురిసిపోండి.


ఈమధ్య ఒక అనుమానం బయలుదేరింది. మరేమో మా అమ్మ పుట్టినప్పుడు వాళ్ల అమ్మమ్మ ఊరు దాటి వచ్చింది తనని చూడడానికి, నేను పుట్టి నప్పుడు మా అమ్మమ్మ జిల్లాలు దాటి వచ్చింది నన్ను చూడడానికి. మాదాకా వచ్చేటప్పటికి మనవళ్లని, మనవరాళ్లని చూడడానికి అమ్మ అమెరికా వచ్చింది. మరి మన వంతు వచ్చేటప్పటికో? మనం కూడా రాబోయే నవతరాన్ని చూడడానికి ఏ బుధుడి మీదకో, చంద్రుడి మీదకో వెళ్లాల్సివస్తుందేమో! ఎవడు చెప్పొచ్చాడు. జరిగినా జరగొచ్చు. కుదురుండదు కదా మనకి. చెప్పలేం. దూరం ఆలోచించుకోవడం మంచిది ఎందుకైనా.

మొన్న అక్వేరియం వెళ్లొచ్చాము. ఒకేలాంటి చేపల గుంపు, వెండి బొమ్మల్లా ఉన్నాయ్. పోతూనే ఉన్నాయ్ గుంపులు గుంపులుగా. ఒకదాని వెనుక ఒకటి. నిమిషము ఆగకుండా. కాసంత సేపు నిలవ కుండా. వాటికి మరి ఎందుకు, ఏమిటి అనే ప్రశ్నలు ఉండవేమో. ఒక నియమం ప్రకారం వెళ్తూనే ఉన్నాయ్. ఆనందం, బాధ, సంతోషం, దుఃఖం, అనురాగం, ద్వేషం అన్నిటికీ అతీతంగా. నీటిలోని చేప!

"ఇదిగో అమ్మాయ్! ఉన్నఫళాన నువ్వు ఈ ప్రవచనాలు ఆపలేదనుకో నేను ఇటు నుండి ఇటే నిన్నొదిలి వెళ్లిపోతా! అప్పుడు నువ్వు కూడా ఆ నీటి లోని చేపలాగా అయిపోతావ్ ఎంచక్కా."

"ఎవరదీ?"

"నేనే! నీలో ఇరుకున్న నీ నేను. ఏంటి చెప్పు నాకు ఈ టార్చరు రోజూ? కల్తీ పత్తి విత్తనాల కాడి నుంచీ కలుషితమైపోతున్న ఓజోను పొర వరకు తవ్వు కుంటూ కూర్చుని, గోళ్లు వేళ్లు కొరి కేనుకుంటూ ఎన్నేళ్లు అలా ఆలోచిస్తూ కూర్చుంటావు. విముక్తి లేదా ఇక నాకు."




"ఓ నువ్వేనా! నన్నేం చేయ మంటావ్ చెప్పు. నా చేతుల్లో ఏమీ లేదు."

"ముందైతే ఆ సోఫా దిగు తల్లీ! ఐదేళ్లయింది ఆ కౌచ్ మీదకి నిన్ను ఎక్కించి. తినడానికి, కాస్త వండి పడెయ్యడానికి తప్పించి సర్వకాల సర్వావస్థల్లోనూ అక్కడే ఉంటావు. 'అమెరికా అమ్మాయి కేర్ ఆఫ్

వాళ్లింటి కౌచు,' అని మార్చుకో నీ అడ్రెస్సు. వెనకటికి బొందితో స్వర్గానికి వెళ్లాలనుకున్నాడట ఎవడో. నువ్వు ఈ కౌచ్‌ని కూడా తీస్కెళ్లేట్టు ఉన్నావ్!

"ఎందుకలా కసురుకుంటావ్. అక్కడికీ షాపింగులకి, ట్రిప్స్‌కి తీసుకెళ్తున్నా కదా. సర్దుకోవాలి మరి. పర్మిట్ చేతికొచ్చేదాకా తప్పదు."

"ఇంతేనా నీ తెలివి. నా ఏడుపంతా షాపింగులకి, ట్రిప్పులకి అని తేల్చేస్తావా! అంతకుమించి ఇంకేమీ లేదా? అసలు ఎంత చలాకీగా ఉండేవాళ్లం. ఇంత స్తబ్ధత ఎప్పుడు తోసుకొచ్చేసిందమ్మా ఇద్దరి మధ్య. నీ ఆలోచనలే కానీ నా మాట వినటమే లేదు. నా గోడు గోడల పాలై రాలిపోతోంది. ఎంతసేపూ శవాసనం వేసుకుని ప్రపంచ శాంతి ఎట్లా తుంగలో కలిసిపోతోందో అని ఓహ్ ఇదైపోతావు."

"ఇప్పుడేమంటావ్! సరే చెప్పు. ఈరోజు తేల్చేద్దాం ఏ సంగతీ. నీకోసం ఎన్ని చెయ్యలేదు. నీలో జీవం పోకూడదని ఎన్ని ప్రయత్నాలు చేయలేదు చెప్పు? కొన్ని రోజులు పెయింటింగ్ క్లాసులకెళ్లాను. కొన్ని రోజులు బ్లాగు లిఖించా. ఈత నేర్పించి సేదతీర్చా. పేరుకి వెనుక ఇంకో డిగ్రీ అతికించా. అయినా తృప్తి పడలేదు నువ్వు. అదిగో అప్పుడు వచ్చింది బుజ్జి తల్లి. శాంతించావు కాస్త. కొన్నేళ్ల వరకూ ప్రపంచాన్ని మరచిపోయావ్ మొత్తంగా. ఇప్పుడది బుడి బుడి అడుగులేసుకుంటూ బడికి పోతోందా... ఇహ మళ్లీ మొదటికి వచ్చావు. నావల్ల కాదు నన్నొదిలెయ్. అటు అపారమైన తెలివితేటలా లేవు, దూసుకుపోయి ఇంటా రచ్చా గెలిచి విజయ బావుటా ఎగరేయను. పోనీ గూట్లో గుండ్రాయిలాగా హాయిగా ప్రపంచం కనిపించకుండా గంతలు కట్టుకుని ఉండిపోదామా అంటే అదీ చేత కాదు. అటు ఇటు కాని తెలివితేటలతో ఎటు తూగాలో తేలిక చస్తుంటే మళ్లీ మొదటికి వచ్చావు."

"ఎంత లేసి మాటలంటున్నావు. నే చెప్పేవన్నీ నీ కోసం కాదూ, మన కోసం కాదూ!"

"ఏమో నాకు తెలీదు. నువ్వు పెద్ద మాయల మరాఠీవి. మెత్తగా మెల్లగా ప్రశ్నల్లోకి దింపి గుండె పొరల్లో ఎక్కడో కప్పెట్టేసిన గుబులునంతా బయటికి లాగుతావు."

"మంచిదే కదా. భారం పెరిగిపోదూ లేకపోతే. పాప బడికెళ్తోందా? ఇక అటునుండి అటే ప్రపంచం లోకి తన ఉనికిని వెతుక్కుంటూ వెళ్తుందా? మరి అప్పుడు నువ్వు మళ్లీ ఒంటరివైపోవూ. నీకోసం ఒక దారి ఏర్పరచుకోవూ? ఊరక కూర్చుని ఉంటే మనిషంత దుర్మార్గుడు ఇంకొకడు ఉండడు మరి."

"ఏమీకాదు. అమ్మమ్మా వాళ్లంతా లేరూ. అలాగే నేను."

"ఏడ్చినట్టే ఉంది. అమ్మమ్మ తరానితో పోలికా? తిరగలిలాగా తిరుగుతూనే ఉండేది కదా లేచిన దగ్గరి నుండి. నీలాగా అరగంటలో పని చుట్టేసి చక్కాల్ ముక్కాళ్ మఠమేసుకుని కూర్చునేస్తే జరిగేదనుకున్నావా? ఒంటిచేత్తో ఎంతటి సంసారాన్ని నెట్టుకొచ్చేది! పాడి నుండి పాలేర్లదాకా ఎంత చక్కగా నడిపించేది. చాకలి నుండి మంగలి దాకా ఎన్ని పద్దులు చూసేదనీ. చుట్టూతా మనుషులతో గడిచింది ఆవిడ జీవితం. డిగ్రీలు లేని హ్యూమన్ రిసోర్స్ మానేజ్‌మెంట్ ఆవిడది."

"ఇదే మరి చిక్కు నీతో. మరి మాట్లాడనీయకుండా చేస్తావ్."

"సరే కానీ మంచికో చెడ్డకో నీ కళాపోషణంతా ఆన్లైన్‌లో పెట్టావ్. అది చూసి బుడ్డి వాళ్ల ప్లే స్కూల్ టీచర్ నిన్ను ఆర్ట్ టీచర్‌గా వాలంటీరింగ్ కి రమ్మంది. కనీసం కూడా దాని గురించి ఆలోచించలేదు. ఎందుకు? సంగీతం నేర్పేవాళ్లని, ఇంట్లోనే చపాతీ/కర్రీ సర్వీసెస్ మొదలెట్టి ఇప్పుడు స్టార్ట్ అప్ స్థాయి వరకూ ఎదిగినవాళ్లని, గ్రోసరీ స్టోర్స్‌లో పార్ట్ టైం చేసే వాళ్లని చూసి ఎన్నిసార్లు ఆశ్చర్యపడి, వాళ్ల ధైర్యానికి మురిసిపోలేదు నువ్వు?"

"అవును. వాళ్ల ధైర్యానికి ముచ్చటపడ్డాను కానీ! నేను అవన్నీ చెయ్యలేను కదా."

"నీ మొహం. బజ్జీలేసేవాడు బిజినెస్‌మాన్ అయ్యాడనీ, టీ పెట్టేవాడు ప్రైమ్ మినిస్టర్ అయ్యాడని అంటే నిన్ను కూడా బజ్జీలు వేసి టీ కాచమన్నారని

కాదు. వాళ్లు వెళ్లిన దారిలో సవాళ్లను ఎలా ఎదుర్కొన్నారు, వారి ఆత్మవిశ్వాసానికి కారణం ఏంటి, ఏ విధంగా రాణించగలిగారో తెలుసుకోమని, స్ఫూర్తి పొందమని. అంతేకానీ నిన్ను ఇప్పుడు ఉన్నపళంగా మిషను కుట్టి మేడలు కట్టమని కాదు.

"ఒక విషయం చెప్పు అసలెందుకు చేరటం లేదు స్కూల్‌లో? చిన్నప్పుడు స్కూల్‌లో టీచర్ చీర కొంగు తాకితే చాలు పరవశించి పోయేదానివి కదా. వేపబెత్తం తీసుకుని బొమ్మలకి ఎన్నేసి ఉత్తుత్తి పాఠాలు చెప్పలేదు? ఎందుకు ఆలోచించడం లేదు ఆ సంగతి."

"ఇంటరెస్ట్ లేక!"

"నేను నమ్మను."

"నేను చదువుకున్న దానికి ఈ పనికి సంబంధం లేక! సరేనా?"


సంబంధం ఏ విధంగా? డబ్బుల విషయంలోనే కదా. చదువులకి జ్ఞానంతో సంబంధం పోయిందని ఒప్పుకో ఇక. అది తెచ్చే డబ్బులతోనే కదా ఏ చదువుకైనా విలువా?"

"ఇదుగో ఇందుకే నీ పీక నొక్కేసేది. కాసింత చనువిస్తే చాలు ఓ నెత్తికెక్కి కాళీయ మర్దనం చేసేస్తావ్."

"మరి ఇన్నేసి చదువులు చదివిన తెలివి, తెల్లారి పోతుంటే చూస్తూ ఉరుకోమంటావా? నా వంతు ఎప్పుడొస్తుందా నేనెప్పుడు ఓ గెంతు గెంతి మిగతా మందలో చేరిపోదామనే ధ్యాసే మనకి ఎప్పుడూ.

ఆ సమయం వచ్చినప్పుడు చేరిపోదువులే. ముందైతే లేని పోనీ అనుమానాలు పక్కన పెట్టి వచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకో అమ్మలూ. నీ అవసరం విలువ పెంచుకో. ఏ పుట్టలో ఏ పాముందో ఎవరికి తెలుసు. రాబోయే కాలం మనకి ఏమి తీసుకొస్తుందో ఎవరు చెప్పగలరు. ముందడుగు వేసుకుంటూ పోవడమే. మనుషుల్లో పడు. పరిచయాలు పెంచుకో. డబ్బుతో ప్రతీది ముడేసుకోకు. ఇల్లు దాటు ముందు. చేప అన్నాక ఈదాలి, మనిషన్నాకా పని చెయ్యాలి. ఇకిగాయ్ పుస్తకం పోస్టుల మీద లైకులు కొట్టడం కాదు కొత్త సంవత్సరం లైఫ్‌స్టైల్ గోల్స్ అంటే. ఆచరించి చూపించు. ముందైతే నాకు ఈ సోఫా నుండి విడుదల ప్రసాదించు కాసేపైనా! నీకు పుణ్యం ఉంటుంది."

"ప్రతీసారీ ఇట్లాగే 999ప్పిస్తావ్. ఊరకనే ఉండనీయవు కదా. ఏదో ఒకటి చేసి మాయ చేస్తావు," అనుకుంటూ వాలంటిరింగ్ పేపర్ల మీద సంతకం పెట్టి చుట్టూచూద్దును కదా ఏదీ ఎక్కడా కనిపించదేం? మనసెందుకు ఇంత తేలికగా ఉందీ? ❊



FIA HOME FOODS ™®

we love food



It all started with the passion for food and a simple idea. Within each individual home is a unique tradition and way of cooking, using age-old ingredients and recipes passed down to generations with love and care. We gathered a team of inspirational women to share and create their own recipes to bring back those nostalgic flavours to you.

Our idea is to deliver this love and care to your homes, in the form of our mouth-watering and remarkably fresh range of sweets, savouries and pickles. Just one taste will take you back to your sweet childhood memories and that's our guarantee!



Foodies In Andhra

#Luv Fia

TO ORDER FROM OUR EXQUISITE HANDMADE RANGE OF FOOD VARITIES
PLEASE VISIT OUR WEBSITE

www.fiahomefoods.com



శ్రీ అట్లూరి & జలపతి

# వెనక్కి వెళ్దాం... కాసులు కొల్లగొడదాం!

### ఒకటో సన్నివేశం

'ప్రజెంటెన్స్... పాస్ట్ కంటిన్యూస్' అన్నట్లుగా సాగుతోంది తెలుగు చిత్రసీమ వ్యవహారం. ఒక్క అపజయం చూడకుండా గ్లోబల్ స్థాయికి ఎదిగిన అగ్రదర్శకుడు రాజమౌళి నుంచి కొత్త దర్శకుడు వరకు గతంలోకే తొంగిచూస్తున్నారు. వర్తమానం అంటే భయపడుతున్నారు. ఇది అంతా కథల సంగతి.

గత ఐదారేళ్లుగా ఇదే పద్ధతి సాగుతోంది. ఇదొక హిట్ ఫార్ములాగా కూడా మారిందనేది వాస్తవం. నేటి కాలపు కథలను ఆలోచించడంలేదు దర్శకులు, రచయితలు. మన ప్రస్తుత జీవితాలను ప్రతిబింబించే కథావస్తువుకు అసలు ప్రాధాన్యం ఇవ్వడం లేదు. వర్తమాన సామజిక జీవనచిత్రాన్ని గీసేందుకు జంకుతున్నారు.

### గడిచిన కాలంలోనే హీరోయిజం!

పెద్ద చిత్రాలు, పెద్ద హీరోలంటే గతంలోకి వెళ్లాల్సిందే. రాజమౌళినే తీసుకోండి. బాహుబలి చిత్రాలతో ఆయన స్థాయి నేషనల్, గ్లోబల్‌కి చేరింది. బాహుబలి రెండు చిత్రాలకు నేపథ్యం... రాజులు, రాజ్యాల గోల ఉన్న ఒకానొక కాలం. వాటి విజయం తర్వాత ఆయన అదే పద్ధతిలో 1920కి వెళ్లిపోయారు. ఎన్టీఆర్, రామ్ చరణ్‌తో తీసిన ఆర్ఆర్ఆర్‌లో కథానాయకులు చారిత్రక హీరోలే. కానీ, కథ, కథావస్తువు పూర్తిగా కల్పితం. అల్లూరి సీతారామరాజు, కొమరం భీమ్ కలిస్తే అన్న ఆలోచనతో పురుడు పోసుకున్న ఈ కథ 1920 ప్రాంతంలో జరిగింది. బాహుబలి కోసం కొన్ని శతాబ్దాలు వెనక్కి వెళ్లిన రాజమౌళి... ఆర్ఆర్ఆర్ ఒక వందేళ్లు వెళ్లారు.

ప్రస్తుత అగ్ర దర్శకుల్లో ఒక్క త్రివిక్రమ్ మాత్రమే 'వర్తమానం'లో ఉన్నారు. ఇల్లు, వారసుడు అనే ఎలిమెంట్స్‌తో ఆయన కథలు రాసుకుంటూ, సినిమాలు తీసుకుంటూ తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు.

రాజమౌళి తన తదుపరి చిత్రం గురించి ఇంకా పూర్తి వివరాలు వెల్లడించలేదు కానీ జేమ్స్‌బాండ్ చిత్రాల తరహాలో ప్రపంచాన్ని చుట్టి వచ్చే వీరుడి కథగా ఉంటుంది అని హింట్ ఇచ్చారు. మహేష్ బాబు హీరోగా నటిస్తారు. అయితే, ఇది ఈ కాలంలోనే జరుగుతుందా? పీరియడ్ స్టోరీగా ఉంటుందా అనేది చూడాలి.

### పాన్ ఇండియా పాస్ట్!

ఇక ఇటీవల విజయం సాధించిన ప్రతి సినిమా కథాకాలం గతానికి సంబంధించిందే. దర్శకుడు ప్రశాంత్ నీల్ మన తెలుగు దర్శకుడు కాదుకానీ ఇప్పుడు ఆయన చేస్తున్న, చేయబోతున్న చిత్రాలన్నీ తెలుగు హీరోలతోనే. కేజీఎఫ్, కేజీఎఫ్ 2... రెండూ 1970, 1980ల నేపథ్యంగా సాగినవి. అందులోనే హీరోయిజం చూపించారు. ఇక ఇప్పుడు ప్రభాస్ హీరోగా చేస్తున్న సినిమా కథ 1990లకు సంబంధిం



చింది. గనుల నేపథ్యంగా సాగే మాఫియా డ్రామా ఇది. వరుసగా మూడు సినిమాల కథల కాలం 30, 40 ఏళ్ల క్రితానికి చెందినది.

మహా దర్శకుడిగా పేరొందిన మణిరత్నం గత కొంతకాలంగా హిట్‌లు లేక ఇబ్బందిపడ్డారు. విజయం కోసం బాహుబలి స్ఫూర్తితో చోళరాజుల కథను తెర కెక్కించారు. అదే పొన్నియన్ సెల్వన్. ఇది కూడా పాన్ ఇండియా చిత్రమే. తమిళనాడులో ఈ సినిమా ఘన విజయం సాధించింది. ఈ కథ దాదాపు వెయ్యేళ్ల కిందటిది.

పాన్ ఇండియా లెవల్లో ఇటీవల విజయం సాధించిన మరో చిత్రం... కాంతారా. కన్నడ దర్శకుడు రిషబ్ శెట్టి దర్శకత్వం వహించి, నటించిన ఈ మిస్టిక్ మూవీ కథ 1847లో మొదలై 1990లో ముగుస్తుంది. పాన్ ఇండియా హిట్ అనిపించుకున్న సీతారామం కూడా అంతేకదా. 1964లో మొదలై 1985లో ముగుస్తుంది. సుదీప్ నటించిన పాన్ ఇండియా కన్నడ చిత్రం విక్రాంత్ రోనా కూడా 40 ఏళ్లకు వెనక్కి వెళ్లి చెప్పిన కథే.

ఇటీవల హిట్ అయిన *బింబిసారలో* కూడా రాజుల కాలం కథావస్తువే ఎక్కువ. ఇది సగం గతం, సగం వర్తమానకాలముంది. నాని నటించిన శ్యామ్ సింగరాయ్, అల్లు అర్జున్ బ్లాక్ బస్టర్ మూవీ పుష్ప కూడా పీరియడ్‌లోకి వెళ్లినవే.

అన్ని భాషల్లో విజయం సాధించిన కాశ్మీరీ ఫైల్స్ కావొచ్చు, ఘోరంగా అపజయం చెందిన ఆచార్య కావొచ్చు, రాధేశ్యామ్ అవొచ్చు... పాన్ ఇండియా లుక్, భారీతనం కావాలంటే రచయితలు ఫ్లాష్ బ్యాక్‌లోకి వెళ్లిపోతున్నారు. గతంలో జరిగిన సంఘటనలను ఆధారం చేసుకొని కథలు అల్లుతున్నారు.

### *రాబోయే చిత్రాలదీ 'గత' బాటే!*

పవన్‌కళ్యాణ్ హీరోగా దర్శకుడు క్రిష్ తీస్తున్న భారీచిత్రం... హరి హర వీర మల్లు. మొఘలుల కాలంలో పోరాడిన ఒక యోధుడి కథ ఇది. ఔరంగ జేబు కాలంలో ఒక విలువైన వజ్రాన్ని దేశం దాట కుండా దొంగిలించే మంచి దొంగ వీరమల్లుగా పవన్ కళ్యాణ్ నటిస్తున్నారు. అంటే 17వ శతాబ్దంలో కథ జరుగుతుంది. నాలుగు వందల ఏళ్లు వెనక్కి వెళ్లారు క్రిష్ తన కొత్త సినిమా కోసం. ఆ మాటకొస్తే... క్రిష్ ఇటీవల వర్తమానం పూర్తిగా వదిలేసి గతంలో విహరి స్తున్నారు. ఆయన ఇటీవల తీసిన గౌతమిపుత్ర



శాతకర్ణి, మణికర్ణిక, కథానాయకుడు, మహానాయకుడు... అన్నీ గతకాలపు కథలే.

తమిళ దర్శకుడు తెలుగులో తీస్తున్న మొదటి చిత్రంలో రామ్‌చరణ్ హీరో. ఈ సినిమా కథ కూడా కొంత గతంలో, కొంత వర్తమానంలో జరుగుతుంది. నందమూరి బాలకృష్ణ హీరోగా దర్శకుడు గోపీచంద్ మలినేని చిత్రం కూడా 1990ల నాటి రాయలసీమ ఫ్యాక్షనిజం నేపథ్యం.

నాని కొన్ని గతం, కొన్ని సార్లు ప్రస్తుతం అంటూ ముందుకు సాగుతున్నారు. శ్యామ్ సింగరాయ్ కథ గతానికి సంబంధించింది. రాబోయే 'దసరా' కూడా అంతే. గోదావరిఖని గనుల నేపథ్యంగా సాగే చిత్రమిది. 1980లలో కథ జరుగుతుంది. 40 ఏళ్లనాటి ఇద్దరు స్నేహితుల కథ.

నాగచైతన్యదీ అదే సరళి. తమిళ దర్శకుడు వెంకట్ ప్రభు తెలుగులోకి అడుగుపెడుతూ తీస్తున్న చిత్రంలో నాగచైతన్య నటిస్తున్నారు. ఈ సినిమా కోసం ఒక 40 ఏళ్లు వెనక్కి వెళ్తున్నారు నాగచైతన్య, వెంకట ప్రభు. ఆనాటి పోలీసు అధికారిగా నాగచైతన్య కనిపిస్తారు.

### కారణాలు అనేకం

ఇలా దర్శకులు, రచయితలు ప్రస్తుత కాలాన్ని వదిలి వెనక్కి వెళ్లడానికి కారణాలు అనేకం.

అనగనగా ఒక ఊరు. ఆ ఊరిలో ధనవంతుడు అయిన ఒకతను పేదవారి భూమి మీద కన్ను వేసి అక్రమాలు చేస్తాడు. తన సోదరికో, సోదరుడికో అన్యాయం చేసింది ఆ ఊరు భూస్వామి అని తెలుసుకున్న హీరో తిరగబడి చంపేస్తాడు అని ఒక దర్శకుడు ఇప్పుడు ఒక కథ చెప్పాడు అనుకోండి జనం నవ్వుతారు. ఎర్రమల్లెలు, ఖైదీ కాలంనాటి కథలు చెప్తున్నావు అని వెక్కిరిస్తారు. అదే కథకి... ఇది 1980లో రంగస్థలం అనే ఊరిలోనో ఇంకో ఊరిలోనో జరిగింది అని చెప్పి హీరోతో 'యాస'లో డైలాగులు చెప్పితే జనం వహ్వా అని హిట్ చేస్తారు. ఈ విషయం మన దర్శకులకు, రచయితలకు అర్థమైంది. అందుకే ఇప్పుడు అందరూ ఇదే 'సేఫ్ బెట్' అని పాతకు కొత్త పూత పూస్తున్నారు.

అయితే ఇదొక్కటే కారణం కాదు. ఇప్పుడు జనం సినిమా థియేటర్‌కి రావాలంటే 'థియేటర్లోనే చూడాలి అనే అనుభూతి' కలిగించే కథలు, కథనాలు కోరుకుంటున్నారు. వర్తమానంలో కథ చెప్పితే లాజిక్‌లు లాగుతారు. గ్రాండియర్ లుక్ తేవాలంటే కొంచెం కష్టమే. అదే గతానికి చెందిన కథ అయితే కళ్లు చెదిరే సెట్స్ వెయ్యొచ్చు, గ్రాఫిక్స్‌తో హంగామా సృష్టించొచ్చు. చెడ్డ రాజు, భూస్వామి, జమీందార్, బ్రిటీషోడు విలన్ అయితే ఇంకా మంచిది కదా. జనం ఈజీగా కనెక్ట్ అయ్యే ఎలిమెంట్. అలాగే, ఈ కాలంలో కథ చెప్తే ఏదైన ఒక డైలాగ్ తమ కులాన్ని వ్యతిరేకంగా ఉందని గొడవ చేసే అవకాశం ఉంది. లేదా ఏదైనా రాజకీయ నాయకుడు, పార్టీ తమని విలన్‌గా చూపించారు అనుకునే ప్రమాదం ఉంది. ఈ కాలంలోనే కథ లేనప్పుడు ఏ గొడవా లేదు.

అలాగే, పీరియడ్ సినిమాల్లో ఒక దర్శకుడు తన ప్రతిభని చూపించుకునేందుకు ఎక్కువ అవకాశం ఉంటుంది. సినిమా మొత్తం తన కంట్రోల్‌లో ఉంటుంది. హిట్ అయితే వచ్చే పేరు కూడా ఎక్కువ. అందుకే, దర్శకులు 'రిస్క్'తో కూడిన నేటి కథలకన్నా పాస్ట్ ఈజ్ బెస్ట్ అంటున్నారు.

హాలీవుడ్ కూడా ఇలాంటి 'వర్తమాన' కథల నుంచి బయటపడి చాలా దశాబ్దాలు అవుతోంది. అక్కడ ఇప్పుడు అంతా సూపర్ హీరో చిత్రాలు, ఫ్యూచరిస్టిక్ కథలే. మనవాళ్లు ఇంకా ఫ్యూచర్‌కి వెళ్లట్లేదు. ప్రస్తుతం గతంలో ఉన్నారు.

www.digitaltimes.co

# What's Next For You?



**Leverage Our Digital Marketing Expertise for Your Business Evolution With The times**

- Content Marketing
- Position 0 & Next Gen SEO
- Lead Gen to Door Knocks
- E-commerce Multiplication

Google Partner | facebook for business | Microsoft Gold Partner

DIGITAL TIMES

Encinitas, USA; Hyderabad & Bangalore, India | hello@digitaltimes.co
**+91 98480 16666  +1 424-253-0800**

# WE ARE LOOKING for FRANCHISEE PARTNERS

CURIE LEARNING

*learning with the leader ...*



Curie Learning is a leading provider of customized after school learning programs for students Pre-K through high school.

**Our Programs:**

- K to Grade 7 Advanced Math & English program
- Specialized coaching for Magnet / Gifted and Talented School Entrance
- SAT / PSAT / ACT Specialized Coaching
- Creative English Writing
- Competitive Math Coaching
- S T E M Programs and other Academic Camps

## OTHER LOCATIONS

| | |
|---|---|
| **Gainesville - VA** | gainesville.va@curielearning.com |
| **Ellicott City - MD** | ellicottcity.md@curielearning.com |
| **German Town - MD** | germantown.md@curielearning.com |
| **Edison - NJ** | edison.nj@curielearning.com |
| **Exton - PA** | exton.pa@curielearning.com |
| **Cumming - GA** | curie.atlanta@gmail.com |
| **Frisco - TX** | frisco.tx@curielearning.com |
| **Troy - MI** | troy.mi@curielearning.com |
| **Plymouth - MN** | plymouth.mn@curielearning.com |
| **Richmond - VA** | richmond.va@curielearning.com |
| **Apex - NC** | apexcurie@gmail.com |
| **Sunnyvale - CA** | sunnyvale.ca@curielearning.com |

**To know more about franchisee opportunity write to :**

**rao@curielearing.com**

**or call on**

**703 582 0436 or 703 762 6120**

**Corporate Centers**

**HERNDON.VA : herndon.va@curielearning.com**
**SOUTHRIDING.VA : southriding.va@curielearning.com**
**ASHBURN.VA : ashburn.va@curielearning.com**

**www.curielearning.com**

**One stop solution for your child's academic needs...**